@vaartanews @mvnewstv
www.mivaartanews.com
TGBIL/25/A0512
AP EDITION
మన వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం
విజయవాడ
ఆదివారం 13 సెప్టెంబర్ 2026
సంపుటి : 2
సంచిక : 260
పేజీలు : 8 వెల : 5/-

వార్త
విలేకరులు కావలెను
ఈ క్రింది నెంబర్లకు వాట్సప్ ద్వారా తమ వివరాలు పంపగలరు
96763 94932

తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న మీ వార్తన్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను
ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్‌లు, నియోజకవర్గాల వారీగా ఆర్‌సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం ఉంటుంది

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL



# బ్రిక్స్ కూటమి ఏ దేశానికి వ్యతిరేకం కాదు



- ఢిల్లీలో ప్రారంభమైన బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు
- అతిథులు అందరికీ స్వాగతం పలికిన ప్రధాని మోదీ
- భారతదేశ బ్రిక్స్ అధ్యక్షత అనేది ప్రజల కేంద్రంగా, మానవత్వమే మొదటి ప్రాధాన్యత అనే విధానంపై ఆధారపడి ఉంది
- స్థితిస్థాపకత, ఆవిష్కరణ, సహకారం, సుస్థిరత మా ప్రధాన్యతలు
- వీటితోపాటు బ్రిక్స్ సహకారాన్ని సామాన్య ప్రజలతో అనుసంధానించడంపై మేము ప్రత్యేకంగా దృష్టి సారించాం

## ఢిల్లీ డిక్లరేషన్‌ను ఆమోదించిన బ్రిక్స్ సదస్సు

బ్రిక్స్ ఢిల్లీ డిక్లరేషన్‌ను ప్రకటించిన ప్రధాని మోదీ
విభేదాలు పక్కనపెట్టి ఢిల్లీ డిక్లరేషన్‌కు ఆమోదం తెలిపిన అరబ్ దేశాలు
భారత్ ఆకాంక్షలకు రష్యా, చైనా మద్దతు
డాలర్‌కు బదులుగా సొంత కరెన్సీలతో వాణిజ్యం

# డీఎస్సీ నియామకాల్లో అర్హతకు పెద్దపీట



- డీఎస్సీపై ఫేక్ ప్రచారం
- పెద్ద అప్పలరాజు ఉద్యోగంపై లోకేశ్ క్లారిటీ
- నేషనల్ ఛాంపియన్‌గా నిలిచిన బాక్సర్ పెద్ద అప్పలరాజుకు డీఎస్సీలో టీచర్ ఉద్యోగం లభించడాన్ని వక్రీకరిస్తూ గొడ్డలి పార్టీ తప్పుడు ప్రచారం చేస్తోంది

**అమరావతి**

మెగా డీఎస్సీ–2025 నియామకంపై వైఎస్సార్సీపీ బురద జల్లుతూనే ఉంది. అయితే ఈ రిక్రూట్‌మెంట్?లో అవకతవకలు జరిగాయని అర్హత లేనివారికి ఉద్యోగాలు కట్టబెట్టారని ఆరోపణలు గుప్పిస్తోంది. దీనిపై ఇటు అధికారులు, అటు సర్కార్ కౌంటర్ ఇస్తూనే ఉంది. ఈ క్రమంలోనే డీఎస్సీ నియామకాల్లో కూటమి ప్రభుత్వం అర్హతకు పెద్దపీట వేసిందని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. కానీ వైఎస్సార్సీపీ మాత్రం ఫేక్ ప్రచారంతో క్రీడాకారులను అవమానిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేషనల్ ఛాంపియన్‌గా నిలిచిన ఆంధ్రప్రదేశ్ గర్వించదగ్గ బాక్సర్ పెద్ద అప్పలరాజుకు డీఎస్సీలో టీచర్ ఉద్యోగం లభించడాన్ని వక్రీకరిస్తూ గొడ్డలి పార్టీ తప్పుడు ప్రచారం చేస్తోందని లోకేశ్ మండిపడ్డారు. - మిగతా3లో





## బ్రిక్స్‌లో భారత్ దౌత్య బలం చూపించాలి

- మోదీ సర్కార్‌కు కాంగ్రెస్ కీలక సూచనలు
- గ్లోబల్ సౌత్‌లో భారత్‌పై నమ్మకం పెంచాలన్న కాంగ్రెస్ ఇరాన్ విషయంలో ఉన్న అనుమానాలకు సమాధానం ఇవ్వాలన్న హస్తం పార్టీ
- సమ్మిట్ వివరాలపై మోదీ ప్రెస్‌మీట్ పెట్టాలని డిమాండ్
- ఇరాన్ విషయంలో స్పష్టత ఇవ్వాల్సిందే!
- యుద్ధం నేపథ్యంలో బ్రిక్స్ సభ్య దేశాల మధ్య విభేదాలు కనిపిస్తున్నాయి

# సంజీవని ప్రాజెక్టు ప్రజారోగ్యంలో గేం ఛేంజర్

- ఆరోగ్య రంగంలో పెను మార్పులకు డబుల్ ఇంజిన్ సర్కారే కారణం
- ప్రపంచానికి కోవిడ్ వ్యాక్సిన్ అందించిన ఘనత భారత దేశానిది, ప్రధాని నరేంద్ర మోదీది
- ఎక్కడికి వెళ్లినా అమరావతి గురించే చర్చ
- విజయవాడలో 249 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన 9 క్రిటికల్ కేర్ యూనిట్లు 12 సమగ్ర ప్రజారోగ్య ప్రయోగశాలలు
- కేంద్ర మంత్రి జేపీ నడ్డాతో కలిసి క్రిటికల్ కేర్ యూనిట్లు ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- పేద, మధ్యతరగతి వర్గాలకు గణనీయంగా తగ్గనున్న ఖర్చు



**అమరావతి**

రాష్ట్రంలో అత్యవసర వైద్యానికి మరింత బలం చేకూర్చేలా నేటి నుంచి క్రిటికల్ కేర్ యూనిట్లు అందుబాటులోకి వచ్చాయి. విజయవాడలో 249 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన 9 క్రిటికల్ కేర్ యూనిట్లు, 12 సమగ్ర ప్రజారోగ్య ప్రయోగశాలలను కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డాతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభిచారు. అంతకుముందు ఉండవల్లిలోని సీఎం నివాసంలో ఇరువురు నేతలు భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక ప్రాజెక్టులపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం విజయవాడ పాత ఆసుపత్రి వద్ద క్రిటికల్ కేర్ బ్లాక్‌ను - మిగతా3లో

# వచ్చే ఐదేళ్లలో రూ.64 వేల కోట్లతో ఆరోగ్య వ్యవస్థ బలోపేతం



- విజయవాడలో కేంద్రమంత్రి జేపీ నడ్డా పర్యటించారు
- విజయవాడలో క్రిటికల్ కేర్ యూనిట్లు ప్రారంభించిన కేంద్ర మంత్రి జేపీ నడ్డా
- చంద్రబాబు నాయుడు దార్శనిక నాయకత్వంలో రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తోంది
- అమరావతి క్వాంటం బయో వ్యాలీ అభివృద్ధికి కేంద్ర సహకారం ఉంటుందని హామీ
- క్వాంటం బయో వ్యాలీ ఏర్పాటు చేయాలన్న సీఎం ఆలోచన బాగుంది

**అమరావతి**

వైద్య ఆరోగ్య రంగంలో ఆంధ్రప్రదేశ్ మంచి ప్రగతి సాధిస్తోందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దార్శనిక నాయకత్వంలో రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జేపీ నడ్డా కొనియాడారు. విజయవాడ అంబేద్కర్ కళావేదిక నుంచి రాష్ట్రంలో క్రిటికల్ కేర్ బ్లాకులు, ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ ల్యాబ్‌లను సీఎంతో కలిసి నడ్డా ప్రారంభించారు. అనంతరం కేంద్రమంత్రి జేపీ నడ్డా మాట్లాడుతూ జాతీయ స్థాయిలో సంజీవని అమలుపై ఆలోచిస్తున్నట్లు తెలిపారు. అమరావతి క్వాంటం బయో వ్యాలీ అభివృద్ధికి కేంద్ర సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. క్వాంటం బయో వ్యాలీ ఏర్పాటు చేయాలన్న సీఎం ఆలోచన బాగుందని కితాబిచ్చారు. ఉమ్మడి, విభజిత ఏపీ అభివృద్ధిలో చంద్రబాబు పాత్ర మరువలేమని - మిగతా3లో



## ఎన్నికల ప్రక్రియకు పునాది ఓటర్ల జాబితానే

- ప్రపంచంలోనే అత్యంత పారదర్శక ఎన్నికల వ్యవస్థల్లో భారత్‌ది ఒకటి
- భారత ఎన్నికల ప్రక్రియపై సీఈసీ కీలక వ్యాఖ్యలు
- రాజకీయ పార్టీలు, అభ్యర్థులు లేదా వారి ఏజెంట్లు నిరంతరం పరిశీలనలో భాగస్వాములవుతున్నారు
- యువత ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని పిలుపు
- 18 ఏళ్లు పూర్తి చేసుకున్న అర్హత కలిగిన ప్రతి భారతీయ పౌరుడి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చూడటం ఎన్నికల యంత్రాంగం బాధ్యత

# వినాయక చవితికి కిటకిటలాడుతున్న మార్కెట్లు

- వినాయక చవితికి మార్కెట్లు కొనుగోలుదారులతో కిటకిటలాడుతున్నాయి
- మంత్రులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, అనిత సమీక్ష నిర్వహించి అధికారులకు సూచనలు
- వినాయక చవితకి కిటకిటలాడుతున్న మార్కెట్లు
- గణేష్ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి
- అనుమతుల కోసం అమలు చేస్తున్న సింగిల్ విండో విధానంపై ఉత్సవ కమిటీలు, ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలి



# బ్రిక్స్ కూటమి ఏ దేశానికి వ్యతిరేకం కాదు



బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు 2026ను భారత ప్రధాని నరేంద్ర మోదీ శనివారం అధికారికంగా ప్రారంభించారు. సందర్భంగా మోదీ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. అంతర్జాతీయ సమస్యల పరిష్కారం దిశగా బాధ్యతలు తీసుకునేందుకు భారత్? సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. బ్రిక్స్ కూటమి ఏ దేశానికి వ్యతిరేకం కాదని ప్రధాని ఉద్ఘాటించారు. మారుతున్న ప్రపంచ పరిస్థితులకు అనుగుణంగా గ్లోబల్ గవర్నెన్స్ మెరుగుపరచడానికి 10 సూత్రాలతో కూడిన ఒక సమగ్ర రోడ్‌మ్యాప్‌ను ప్రధాని మోదీ ప్రతిపాదించారు.

"మీ అందరికీ స్వాగతం పలకడం నాకు ఎంతో సంతోషాన్ని ఇస్తోంది. భారతదేశ బ్రిక్స్ అధ్యక్షత అనేది ప్రజల కేంద్రంగా, మానవత్వమే మొదటి ప్రాధాన్యత అనే విధానంపై ఆధారపడి ఉంది. స్థితిస్థాపకత, ఆవిష్కరణ, సహకారం, సుస్థిరత మా ప్రధాన్యతలు. వీటితోపాటు బ్రిక్స్ సహకారాన్ని సామాన్య ప్రజలతో అనుసంధానించడంపై మేము ప్రత్యేకంగా దృష్టి సారించాం. ఈ దార్శనికతను దృష్టిలో ఉంచుకొని, 350 కిపైగా సమావేశాలు నిర్వహించాం. సుమారు 30 నగరాల్లో మీ బృందాలకు స్వాగతం పలికే అ వకాశం మాకు లభించింది. బ్రిక్స్ ఏర్పాటు చేసి రెండు దశాబ్దాలు పూర్తయ్యింది. ఇందులోని సభ్యదేశాల ప్రజలకు మనం భరోసా కల్పించాలి. పరస్పర సహకారంతో బ్రిక్స్ దేశాలు మరి అభివృద్ధి చెందాలి. ముఖ్యంగా అంతర్జాతీయ సమస్యలకు మనం పరిష్కారం చూపించాల్సి ఉంది. మనం వేసే ప్రతి అడుగులో మానవాభివృద్ధే కాలం కావాలి. అంతేకాదు ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో కూడా సంస్కరణలు చేపట్టాలి. ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న ఘర్షణలను పరిష్కారం చూపించాలి. ఇందుకోసం మనం ఉమ్మడి బాధ్యత తీసుకుందాం. అలాగే ఏఐ, సైబర్ స్పేస్?, బయోటెక్నాలజీ రంగాల్లో పరస్పరం సహకరించుకోవాలి. అంతేకాదు గ్లోబల్ సౌత్ దేశాలకు దిశానిర్దేశం చేయాలి' అని మోదీ అన్నారు.

**బ్రిక్స్ ఎవరికీ వ్యతిరేకం కాదు!**

"మనం బ్రిక్స్ 20వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్నాం. ఇదొక చారిత్రాత్మక మైలురాయి. మానవ జీవితంలో 20ఏళ్ల వయస్సు అనేది పరిణితి, బాధ్యతతో కూడిన ఒక కొత్త దశకు నాంది పలుకుతుంది. ఇది బాధ్యతలు, ఆకాంక్షలతో ముడిపడే, సామర్థ్యాలను కొత్త దిశను కనుగొనే దశ. నేడు బ్రిక్స్ కూడా సరిగ్గా ఇలాంటి పరిణితి చెందిన దశలోనే ఉంది. మనం ఒకరి దృక్పథాలను మరొకరం గౌరవించుకుంటూ, ఏకాభిప్రాయంతో ముందుకు సాగుతున్నాం. మన విధానం ఎవరికీ వ్యతిరేకం కాదు. అందరినీ కలుపుకుపోవడమే మన లక్ష్యం. ఇప్పుడు బ్రిక్స్? దేశాల ఐక్యతను, ఏకాభిప్రాయాన్ని ప్రపంచ వేదికపై స్పష్టమైన ఫలితాలుగా మార్చాల్సిన సమయం ఆసన్నమైంది."

**సంస్కరణలు చేపట్టాల్సిందే!**

రానున్న 20 ఏళ్ల కోసం ఒక సరికొత్త, ప్రతిష్ఠాత్మకమైన ఎజెండాను రూపొందించాలని ప్రధాని మోదీ బ్రిక్స్? దేశాలకు పిలుపునిచ్చారు. "బ్రిక్స్ అధ్యక్ష పదవి ఏటా మారుతున్నప్పటికీ, అది మన సంస్థాగత వేగానికి ఆటంకం కలగకూడదు. ఇందుకోసం మన ఒక ప్రత్యేకమైన పర్యవేక్షణ వ్యవస్థను (ట్రోయ్కా-ఠతీశీఅఝ ఖతీతీఝఅస్త్రవఎవత్) ఏర్పాటు చేయాలి. దీని వల్ల ఫలితాలను నిరంతరం పర్యవేక్షించడానికి వీలు కలుగుతుంది. అలాగే ప్రతి నిర్ణయానికి సంబంధించిన నోడల్ పాయింట్, కాలపరిమితి, పని ఎంత వరకు వచ్చిందో రికార్డు చేయడానికి ఒక సురక్షితమైన రిపోజిటరీ (డిజిటల్ స్టోరేజ్)ని ఏర్పాటు చేయాలి" అని మోదీ అన్నారు.

**బ్రిక్స్ మరింత బలోపేతం**

"బ్రిక్స్‌ను మరింత బలోపేతం చేయడంతోపాటు, ప్రపంచ సంస్కరణల కోసం మనం ఒక మార్గాన్ని కూడా సుగమం చేయాలి. ప్రస్తుత ప్రపంచ పాలనా విధానం (గ్లోబల్ గవర్నెన్స్) నిర్మాణం ఒక పిరమిడ్?లా ఉంది. అధికారం, నిర్ణయాధికారాలు కేవలం పైనున్న కొన్ని దేశాల చేతుల్లోనే కేంద్రీకృతమై ఉన్నాయి. కింది శ్రేణిలో ఉన్న దేశాలు ఆ నిర్ణయాల వల్ల ప్రభావితమవుతున్నప్పటికీ, వాటిని మార్చగల శక్తి వాటికి లేదు. అందుకే ఈ పద్ధతి మారాలి. ఇందుకోసం సంస్కరణలు చేపట్టాలని" మోదీ పేర్కొన్నారు.

**ఉమ్మడి ప్రకటన**

కాగా, ఈ రోజు బ్రిక్స్ దేశాలన్నీ కలిసి ఒక ఉమ్మడి ప్రకటన చేయనున్నాయి. శనివారం జరిగిన సుదీర్ఘమైన చర్చల తర్వాత బ్రిక్స్ దేశాలు ఓ ఏకాభిప్రాయానికి వచ్చాయి. పలు వివాదాస్పద అంశాలపై భేదాభిప్రాయాలు వ్యక్తమయినప్పటికీ, భారత్? నిరంతర చర్చలు, సంప్రదింపుల ద్వారా సభ్య దేశాల మధ్య ఏకాభిప్రాయాన్ని సాధించడంలో కీలక పాత్ర పోషించింది. ఇరాన్, సౌదీ అరేబియా, యూఏఈ మధ్య ప్రాంతీయ, భౌగోళిక, రాజకీయ విభేదాలు ఉన్నప్పటికీ, వారంతా ఒకే వేదికపైకి వచ్చి ఈ ఉమ్మడి ప్రకటనకు అంగీకరించేలా చేయడంలో భారత్ విజయం సాధించింది.

# దిల్లీ డిక్లరేషన్‌ను ఆమోదించిన బ్రిక్స్ సదస్సు

సభ్యదేశాల ఆమోదంతో బ్రిక్స్ దిల్లీ డిక్లరేషన్‌ను శనివారం ప్రధాని మోదీ స్వయంగా ప్రకటించారు. భారత్ దైత్యం ఫలితంగా, విభేదాలు పక్కనపెట్టి దిల్లీ డిక్లరేషన్‌కు అరబ్ దేశాలైన ఇరాన్, యూఏఈ, సౌదీ అరేబియా ఆమోదం తెలిపడం విశేషం. ఈ ప్రకటనకు ముందు జరిగిన చర్చలు చివరి నిమిషం వరకు ఉత్కంఠభరితంగా సాగాయి. ఎందుకంటే ప్రారంభంలో ఇరాన్, యూఏఈలు కఠిన వైఖరి అవలంభించాయి. బ్రిక్స్ అనేది పూర్తిగా ఏకాభిప్రాయంతో నడిచే కూటమి, కనుక ఏ ఒక్క సభ్యదేశం వ్యతిరేకించినా సరే ఉమ్మడి ప్రకటన నిలిచిపోతుంది. ఇలాంటి తరుణంలో భారత్ అద్భుతమైన దౌత్య విజయం సాధించింది. శనివారం జరిగిన బ్రిక్స్ కూటమి సమావేశంలో సభ్యదేశాలన్నీ ఏకాభిప్రా యంతో ఒక జాయింట్ డిక్లరేషన్‌ను ఆమోదించాయి. పశ్చిమాసియా సంక్షోభం విషయంలో ఇరాన్, యూఏఈ, సౌదీ అరేబియా మధ్య తీవ్రమైన విభేదాలు ఉన్నప్పటికీ, తెరవెనుక జరిగిన వరుస చర్చల ఫలితంగా ఈ ప్రతిష్టంభనకు తెరపడింది. దీనితో ప్రధాని నరేంద్ర మోదీ శనివారం ఈ జాయింట్ డిక్లరేషన్ ఆమోదం పొందినట్లు తాజాగా అధికారికంగా ప్రకటించారు.

**పాత వ్యవస్థలు ఇక పనికిరావు!**

ఈ బ్రిక్స్ సదస్సు ప్రారంభ సెషన్ ముగిసిన తర్వాత ప్రధాని మోదీ, చైనా అధ్యక్షుడు జిన్?పింగ్?తో కరచాలనం చేస్తూ కనిపించారు. సదస్సు ముగింపు ఉపన్యాసంలో మోదీ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. "మారుతున్న ప్రపంచాన్ని పాతపడిపోయిన వ్యవస్థలు నడపలేవు. నేటి చర్చల ద్వారా ఈ విషయం స్పష్టమైంది. ప్రాతినిధ్యం, స్పందన, నియమ నిబంధనల రూపకల్పనలో కచ్చితంగా సంస్కరణలు అవసరం. అలాగే భవిష్యత్తు సాంకేతిక పరిజ్ఞానాల అభివృద్ధిలో, వాటి నియంత్రించే నిబంధన రూపకల్పనలో గ్లోబల్ సౌత్? దేశాలకు సమాన భాగస్వామ్యం ఉండాలని మేము నొక్కి చెప్పాము. నిర్ణయాలకు, వాటి ఫలితాలకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని- భాగస్వామ్యం, ఉమ్మడి కార్యాచరణ ద్వారా మాత్రమే పూడ్చగలం. ఈ రోజు ఆమోదించిన దిల్లీ డిక్లరేషన్? మన ఉమ్మడి సంకల్పానికి ఒక స్పష్టమైన దిశానిర్దేశం చేస్తుంది. ఈ తీర్మానాలను ఆచరణాత్మక ఫలితాలుగా మార్చవలసిన బాధ్యత ఇప్పుడు మనందరిపైనే ఉంది" అని మోదీ పేర్కొన్నారు.

ఐరాస భద్రతా మండలిలో నిర్మాణాత్మక మార్పులు, ఆఫ్రికా, ఆసియా, లాటిన్ అమెరికా దేశాలకు భద్రతా మండలిలో మెరుగైన ప్రాతినిధ్యం దక్కాలని దిల్లీ డిక్లరేషన్ ఆకాంక్షించింది. ముఖ్యంగా భద్రతా మండలిలో భారత్, బ్రెజిల్ దేశాలకు మరింత పెద్ద పాత్ర దక్కాలన్న డిమాండ్‌కు శాశ్వత సభ్య దేశాలైన చైనా, రష్యాలు తమ మద్దతును పునరుద్ఘాటించాయి. ఐఎంఎఫ్?, ప్రపంచ బ్యాంకుల్లో అభివృద్ధి చెందుతున్న దేశాలకు మరింత ప్రాతినిధ్యం దక్కాలని బ్రిక్స్ కూటమి డిమాండ్ చేసింది.

**డాలర్‌కు బదులుగా సొంత కరెన్సీలతో వాణిజ్యం**

వాణిజ్యపరంగా ఈ సదస్సులో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. బ్రిక్స్ దేశాల మధ్య వాణిజ్యం డాలర్‌కు బదులుగా స్థానిక కరెన్సీలలోనే ఎక్కువగా జరగాలని, సరిహద్దు చెల్లింపుల కోసం ఆచరణాత్మక పరిష్కారాలను సులభతరం చేయాలని డిక్లరేషన్ పేర్కొంది. ప్రపంచ వాణిజ్య సంస్థ నిబంధనలకు విరుద్ధంగా ఏకపక్షంగా విధిస్తున్న సుంకాలు, బలవంతపు చర్యలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. మరోవైపు ఉగ్రవాదంపై జీరో టాలరెన్స్ ప్రదర్శించాలని పిలుపునిచ్చింది. పహల్గాం ఉగ్రదాడిని బ్రిక్స్ డిక్లరేషన్ తీవ్రంగా ఖండించింది. సరిహద్దు ఉగ్రవాదం, ఉగ్ర నిధులు అరికట్టాలని, ఉగ్రవాద నిర్మూలనలో ద్వంద్వ వైఖరి వీడాలని స్పష్టం చేసింది. అలాగే అణు కేంద్రాలపై జరుగుతున్న దాడులను, పెరుగుతున్న అణ్వస్త్ర ప్రమాదాలను ఖండించింది. అభివృద్ధి చెందుతున్న దేశాలకు అందాల్సిన నిధులను పక్కదారి పట్టిస్తూ, గ్లోబల్ మిలిటరీ ఖర్చులు విపరీతంగా పెరిగిపోవడం పట్ల విచారం వ్యక్తం చేసింది. అలాగే అభివృద్ధి చెందుతున్న దేశాలకు శిలాజ ఇంధనాలు ఇంకా అవసరమేనని స్పష్టం చేస్తూనే, పర్యావరణ అనుకూల ఇంధనాల వైపు మారాలని డిక్లరేషన్ సూచించింది. ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి బ్రిక్స్ స్టార్టప్ ఇన్నోవేషన్ ఫండ్ ఏర్పాటుకు బ్రిక్స్ దేశాలు తీర్మానించాయి. ఆర్థిక, సామాజిక వృద్ధిలో నిర్ణయాధికారులుగా మహిళల పాత్ర అత్యంత కీలకమని న్యూదిల్లీ డిక్లరేషన్ గుర్తించింది.

# ఎన్నికల ప్రక్రియకు పునాది ఓటర్ల జాబితానే



భారత ఎన్నిక వ్యవస్థపై చీఫ్ ఎలక్షన్ కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. దేశంలో ఎన్నికల ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జరుగుతోందని అన్నారు. ఓటర్ల జాబితాల తయారీ నుంచి ఓట్ల లెక్కింపు వరకు ప్రతి దశలోనూ ధ్రువీకరణ జరుగుతోందని తెలిపారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు లేదా వారి ఏజెంట్లు నిరంతరం పరిశీలనలో భాగస్వాములవుతున్నారని, అందుకే ప్రపంచంలోనే అత్యంత పారదర్శక ఎన్నికల ప్రక్రియల్లో భారత్‌ది ఒకటని పేర్కొన్నారు. గుజరాత్ యూనివర్సిటీలోని అటల్ కలాం హాల్‌లో శుక్రవారం నిర్వహించిన బూత్ లెవల్ ఆఫీసర్లతో పరస్పర సమావేశం కార్యక్రమంలో సీఈసీ ఈ వ్యాఖ్యలు చేశారు.

ఎన్నికల ప్రక్రియకు పునాది ఓటర్ల జాబితానేనని జ్ఞానేశ్ కుమార్ అన్నారు. రాజకీయ పార్టీలు, వారి బూత్ లెవల్ ఏజెంట్ల (బీఎల్ఏ) భాగస్వామ్యంతో ఓటర్ల జాబితాలను నిరంతరం పరిశీలిస్తున్నట్లు తెలిపారు. బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) తమ పరిధిలోని ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నారని అన్నారు. లేని వారు, వేరే ప్రాంతానికి తరలిపోయిన వారు మరణించిన వారు, డూప్లికేట్ నమోదులు, విదేశీయుల పేర్లు వంటి అంశాలను గుర్తించాల్సి ఉంటుందని వివరించారు. అదే సమయంలో అర్హులైన ఓటర్ల పేర్లు జాబితా నుంచి తొలగిపోకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. 18 ఏళ్లు పూర్తి చేసుకున్న అర్హత కలిగిన ప్రతి భారతీయ పౌరుడి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చూడటం ఎన్నికల యంత్రాంగం బాధ్యత అని పేర్కొన్నారు. యువతకు ఓటు హక్కు లభించిన వెంటనే వారి పేర్లను నమోదు చేసే ప్రక్రియపై బీఎల్ఓలు ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని సూచించారు. బీఎల్ఓలు తమ ప్రాంతాల్లోని ఓటర్ల ఇళ్లకు వెళ్లి నేరుగా వివరాలను సేకరించి, అవసరమైన సమాచారాన్ని ధ్రువీకరిస్తున్నారని తెలిపారు. తగిన పత్రాల సమర్పణ, వివరాల మ్యాపింగ్, అవసరమైన చోట విచారణ వంటి ప్రక్రియల ద్వారా ఓటర్ల జాబితాల కచ్చితత్వాన్ని పెంచుతున్నట్లు వివరించారు.

**ఈవీఎం, వీవీప్యాట్‌లపైనా ధ్రువీకరణ**

పోలింగ్ ప్రక్రియలో పారదర్శకతను ఈవీఎం, వీవీప్యాట్ తనిఖీలు కీలకమని జ్ఞానేశ్ కుమార్ తెలిపారు. పోలింగ్ ప్రారంభానికి ముందు అభ్యర్థుల పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో మాక్? పోలింగ్ నిర్వహించి యంత్రాల పనితీరును పరిశీలిస్తారని చెప్పారు. పోలింగ్ పూర్తైన తర్వాత ఈవీఎంల్లో నమోదైన ఫలితాలకు సంబంధించిన ప్రక్రియను కూడా అభ్యర్థుల ప్రతినిధుల సమక్షంలోనే పూర్తి చేస్తారని వివరించారు అవసరమైన పత్రాలపై వారి సమక్షంలో సంతకాలు తీసుకుంటారని తెలిపారు. ఓట్ల లెక్కింపు సమయంలోనూ పలు దశల్లో ధ్రువీకరణ ఉంటుందని సీఈసీ వెల్లడించారు. ఈవీఎంలలో నమోదైన ఓట్ల సంఖ్యను ఫామ్-17సీలో పేర్కొన్న ఓట్ల వివరాలతో అభ్యర్థుల కౌంటింగ్ ఏజెంట్ల సమక్షంలో సరిపోల్చుతారని చెప్పారు. ఎన్నికల ప్రక్రియలోని ప్రతి దశలో అభ్యర్థులు, వారి ప్రతినిధులకు పరిశీలించే అవకాశం ఉండటం వల్లే వ్యవస్థ పారదర్శకంగా కొనసాగుతోందని వివరించారు.

**ఓటర్ల జాబితాల స్వచ్ఛతకు ప్రత్యేక చర్యలు**

ఓటర్ల జాబితాల స్వచ్ఛత, కచ్చితత్వాన్ని కాపాడేందుకు ఎన్నికల సంఘం ఎప్పటికప్పుడు ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను చేపడుతోందని జ్ఞానేశ్ కుమార్ తెలిపారు. ఈ ప్రక్రియలో బీఎల్ఓల పాత్ర అత్యంత కీలకమని చెప్పారు. బీఎల్ఓలు తమకు సమయం దొరికినప్పుడల్లా సంబంధిత ప్రాంతంలోని ఓటర్ల జాబితాను పరిశీలించాలని సూచించారు. అర్హులైన యువ ఓటర్ల పేర్లను చేర్చేందుకు అవసరమైన ప్రక్రియను పూర్తి చేయాలని కోరారు. దేశ ప్రజాస్వామ్యానికి ఇది అందించగల గొప్ప సేవల్లో ఒకటని అన్నారు.

**యువతకు 'ఈసీఐనెట్'పై అవగాహన**

అహ్మదాబాద్‌లో జరిగిన 'ఎలక్టోరల్ లిటరసీ క్లబ్స్ అండ్ ఈసీఐనెట్' ఐదో ప్రాంతీయ సదస్సులోనూ సీఈసీ పాల్గొన్నారు. యువతలో ఎన్నికల అవగాహన, ప్రజాస్వామ్య విలువలను పెంపొందించడంపై ఈ సమావేశంలో చర్చించారు. యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని, తమ కుటుంబ సభ్యులు, చుట్టుపక్కల ప్రజలకు ఓటర్ల జాబితాలో కొత్తగా పేర్లు నమోదు చేసుకునే విషయంలో సహకరించాలని జ్ఞానేశ్ కుమార్ సూచించారు. పాఠశాలలు, కళాశాలల్లో పనిచేస్తున్న ఎలక్టోరల్ లిటరసీ క్లబ్‌లు యువతలో ప్రజాస్వామ్య విలువలను మరింత బలోపేతం చేస్తాయని తెలిపారు.

## బ్రిక్స్‌లో భారత్ దౌత్య బలం చూపించాలి

బ్రిక్స్ వేదికగా భారత్ తన దౌత్య బలాన్ని మరోసారి చాటుకోవాలని కాంగ్రెస్ కోరింది. ప్రపంచ దేశాల్లో ముఖ్యంగా గ్లోబల్ సౌత్ దేశాల్లో భారత్‌పై ఉన్న నమ్మకాన్ని మరింత పెంచాల్సిన అవసరం ఉందని పేర్కొంది. బ్రిక్స్ సదస్సు ప్రారంభమైన నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి కాంగ్రెస్ పలు సూచనలు చేసింది. సంక్షోభ సమయాల్లో భారత్ నమ్మకమైన, నిర్మాణాత్మక భాగస్వామిగా నిలవాలని కాంగ్రెస్ విదేశీ వ్యవహారాల విభాగం చీఫ్ సల్మాన్ ఖుర్షీద్ అన్నారు. భారత్ గతంలో అంతర్జాతీయ వ్యవహారాల్లో ప్రత్యేకమైన దౌత్య స్థానం కలిగి ఉండేదని కాంగ్రెస్ పేర్కొంది. ఇప్పుడు ఆ స్థానం, దౌత్యపరమైన ప్రభావాన్ని తిరిగి సాధించేందుకు ప్రభుత్వం ప్రయత్నించాలని సూచించింది. గ్లోబల్ సౌత్‌కు భారత్ గొంతుకగా ఉంటుందని చెప్పడం మాత్రమే కాకుండా అందుకు తగ్గట్టుగా చర్యలు కూడా ఉండాలని ఖుర్షీద్ అన్నారు. ప్రస్తుతం పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధం నేపథ్యంలో బ్రిక్స్ సభ్య దేశాల మధ్య విభేదాలు కనిపిస్తున్నాయని కాంగ్రెస్ తెలిపింది. ముఖ్యంగా బ్రిక్స్ సభ్య దేశమైన ఇరాన్‌పై జరిగిన దాడుల విషయంలో భారత్ వైఖరిపై కొన్ని వర్గాల్లో అనుమానాలు ఉన్నాయని పేర్కొంది. ఆ అనుమానాలను నివృత్తి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరింది. పశ్చిమాసియా యుద్ధంలో భారత్ దౌత్యపరమైన పాత్ర పరిమితంగా ఉందని విమర్శించింది. బ్రిక్స్ దేశాల మధ్య ఏకాభిప్రాయం తీసుకురావడంలో కూడా ప్రభుత్వం తగినంత ప్రయత్నం చేయలేదని ఆరోపించింది. అదే సమయంలో దౌత్యపరమైన ఒత్తిళ్లను ఎదుర్కొన్న బ్రిక్స్ వ్యవస్థాపక సభ్య దేశం దక్షిణాఫ్రికాకు భారత్ నుంచి మరింత మద్దతు ఉండాల్సిందని పేర్కొంది.

**బ్లాక్ రాజకీయాలకు దూరంగా!**

ప్రస్తుత బ్రిక్స్ సదస్సును భారత్ దౌత్య నైపుణ్యాన్ని చూపించేందుకు ఉపయోగించుకోవాలని కాంగ్రెస్ సూచించింది. సభ్య దేశాల మధ్య ఐక్యత పెంచాలి కానీ బ్రిక్స్‌ను మరో అంతర్జాతీయ బ్లాక్‌గా మార్చే రాజకీయాలకు దూరంగా ఉండాలని పేర్కొంది. ప్రపంచ వ్యవస్థలో విభేదాలు పెరుగుతున్న సమయంలో బ్రిక్స్ దేశాల మధ్య సహకారాన్ని మరింత బలోపేతం చేయాలని కాంగ్రెస్ కోరింది. ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాల మధ్య వాణిజ్యం, ఆర్థిక సహకారం, సరఫరా వ్యవస్థలు, అనుసంధానం వంటి అంశాల్లో భారత్ ముందుండాలని సూచించింది. భారత్ తన ప్రయోజనాలను బలంగా ముందుకు తీసుకెళ్లడంతో పాటు న్యాయమైన ప్రపంచ వ్యవస్థ కోసం పనిచేసే దేశాలకు నమ్మకమైన భాగస్వామిగా ఉండాలని కాంగ్రెస్ తెలిపింది. గ్లోబల్ సౌత్, గ్లోబల్ నార్త్ మధ్య భారత్ ఒక విశ్వసనీయమైన వారధిగా వ్యవహరించాలని పేర్కొంది. బ్రిక్స్ దేశాలు ప్రపంచ వస్తు వాణిజ్యంలో 19.6 శాతం వాటా కలిగి ఉన్నాయని ఖుర్షీద్ తెలిపారు. అయితే బ్రిక్స్ దేశాలతో భారత్ వాణిజ్య సంబంధాలు సమతూకంగా లేవని అన్నారు. ఈ పరిస్థితిని మార్చేందుకు బ్రిక్స్ అధ్యక్ష బాధ్యతలను భారత్ ఉపయోగించుకోవాలని సూచించారు. భారత వస్తువులు, సేవలకు మరింత మార్కెట్ అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ కోరింది. ఇతర దేశాల్లో భారత కంపెనీలు ఎదుర్కొంటున్న వాణిజ్య అడ్డంకులను తగ్గించాలని పేర్కొంది. అదే సమయంలో భారత సంస్థలకు పోటీ చేసేందుకు న్యాయమైన, స్పష్టమైన అవకాశాలు కల్పించాలని సూచించింది. బ్రిక్స్ పే వ్యవస్థపై జరుగుతున్న ప్రయత్నాలను కాంగ్రెస్ స్వాగతించింది. సరఫరా వ్యవస్థలు, అనుసంధానంపై కూడా సభ్య దేశాల మధ్య ఒప్పందాలు కుదరాలని కోరింది. 2014లో ఏర్పాటు చేసిన కాంటింజెంట్ రిజర్వ్ అరేంజ్‌మెంట్‌ను మరింత సమర్థంగా అమలు చేయాలని సూచించింది. ఇందులో భారత్ 18 బిలియన్ డాలర్ల నిధులకు హామీ ఇచ్చిందని ఖుర్షీద్ గుర్తు చేశారు.

**ఐరాసలో శాశ్వత సభ్యత్వం**

భారత్ దీర్ఘకాలంగా కోరుతున్న ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వానికి బ్రిక్స్ దేశాల మద్దతు పొందేందుకు ప్రయత్నించాలని కాంగ్రెస్ తెలిపింది. 2021లో భారత్ బ్రిక్స్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన సమయంలో తీసుకున్న నిర్ణయాల ముందుకు వెళ్లేలా చూడాలని కోరింది. అంతేకాదు బ్రిక్స్ సదస్సులో ఏం చర్చించారు? ఏ నిర్ణయాలు తీసుకున్నారు? అనే విషయాలను దేశ ప్రజలకు వివరించేందుకు ప్రధాని మోదీ ప్రెస్‌మీట్ నిర్వహించాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. గతంలో జవహర్‌లాల్ నెహ్రూ నుంచి మన్మోహన్ సింగ్ వరకు భారత్ అంతర్జాతీయ వ్యవహారాల్లో స్వతంత్ర వైఖరితో వ్యవహరించిందని కాంగ్రెస్ పేర్కొంది. పశ్చిమాసియా, దక్షిణాఫ్రికాలో వర్ణవివక్ష వ్యతిరేక పోరాటం, వలస పాలనకు వ్యతిరేకంగా భారత్ తీసుకున్న వైఖరిని ఇందుకు ఉదాహరణలుగా చూపింది. భారత్ తన జాతీయ ప్రయోజనాలను కాపాడుకుంటూనే, ప్రపంచ వేదికపై నైతిక నాయకత్వం, వ్యూహాత్మక స్పష్టతను చూపించాల్సిన సమయం ఇదేనని కాంగ్రెస్ పేర్కొంది. బ్రిక్స్‌ను భద్రత, ఆర్థికాభివృద్ధి, సమానత్వం కోసం మరింత ప్రభావవంతమైన వేదికగా మార్చేందుకు భారత్ కీలక పాత్ర పోషించాలని కోరింది

## ముంబయి ఉగ్రదాడుల సూత్రధారిపై మళ్లీ నాన్ బెయిలబుల్ వారెంట్



ముంబయి ఉగ్రదాడుల సూత్రధారి, లష్కరే తోయిబా వ్యవస్థాపకుడు హఫీజ్ సయీద్‌పై మరోసారి నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ అయింది. భారత్‌లో మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాదుల్లో ఒకడిగా ఉన్న హఫీజ్ సయీద్ ప్రస్తుతం పాకిస్థాన్‌లోనే ఉన్నాడని జాతీయ దర్యాప్తు సంస్థ జమ్మూలోని ప్రత్యేక కోర్టుకు తెలిపింది. కశ్మీర్ లోయలో పనిచేస్తున్న ఉగ్రవాదులకు ఆయుధాలు, డబ్బు, ఆదేశాలు అందిస్తున్నాడని ఆరోపించింది. హఫీజ్ సయీద్‌పై రెండు నెలల వ్యవధిలోనే జమ్మూలోని ప్రత్యేక చీ×ూ కోర్టు రెండోసారి నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేయడం ఇప్పుడు ప్రాధాన్యం సంతరించుకుంది. సెప్టెంబర్ 8న ఆ కేసును విచారించిన ప్రత్యేక న్యాయమూర్తి ప్రేమ్ సాగర్, దర్యాప్తులో హఫీజ్ సయీద్ ప్రమేయం బయటపడిందని, అతడు ఉగ్రవాద కార్యకలాపాల్లో పాల్గొన్నట్లు ఆరోపణలు ఉన్నాయని పేర్కొంటూ వారెంట్ జారీ చేశారు.

**కేసు అసలు ఎలా బయటపడిందంటే?**

ఈ ఏడాది ప్రారంభంలో శ్రీనగర్ శివార్లలోని పాండచ్ ప్రాంతంలో తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో మహమ్మద్ నఖీబ్ భట్ అనే వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద చైనాలో తయారైన ఓ గ్రెనేడ్‌తో పాటు 15 లైవ్ రౌండ్లు లభించాయి. దీంతో బట్‌పొరాకు చెందిన మహమ్మద్ నఖీబ్ భట్‌పై కేసు నమోదు చేశారు. జకూరా పోలీస్ స్టేషన్‌లో అతడిపై చట్టవిరుద్ధ కార్యకలాపాల నిరోధక చట్టం ఆయుధాల చట్టం, పేలుడు పదార్థాల చట్టం కింద కేసులు నమోదయ్యాయి. ఈ కేసుపై దర్యాప్తు ముందుకు సాగుతున్న కొద్దీ కశ్మీర్‌లో పనిచేస్తున్న ఓ పెద్ద ఉగ్ర నెట్‌వర్క్ వెలుగులోకి వచ్చింది. దర్యాప్తులో లష్కరే తోయిబాతో పాటు దాని అనుబంధ సంస్థగా పేర్కొంటున్న ది రెసిస్టెన్స్ ఫ్రంట్ తో సంబంధాలున్న పలువురిని అరెస్టు చేశారు. వీరిలో ఇద్దరు పాకిస్థాన్‌కు చెందిన వ్యక్తులు కూడా ఉన్నారు.

**హఫీజ్ సయీద్ పేరు ఎలా వచ్చింది?**

ఈ దర్యాప్తులోనే హఫీజ్ సయీద్ పేరు బయటకు వచ్చిందని చీ×ూ కోర్టుకు తెలిపింది. నిషేధిత ఉగ్ర సంస్థ లష్కరే తోయిబాకు హఫీజ్ సయీద్ అమీర్, చీఫ్, ఫౌండర్?గా వ్యవహరిస్తున్నాడని దర్యాప్తు సంస్థ పేర్కొంది. అరెస్టయిన పాకిస్థాన్‌కు చెందిన ఉగ్రవాదులకు అతడితో సంబంధాలు ఉన్నట్లు దర్యాప్తులో తేలిందని తెలిపింది. కశ్మీర్ లోయలో పనిచేస్తున్న ఉగ్రవాదులకు హఫీజ్ సయీద్ పాకిస్థాన్ నుంచి సహాయం అందిస్తున్నాడని చీ×ూ ఆరోపించింది. ఆయుధాలు, నిధులు సమకూర్చడంతో పాటు ఉగ్రవాదులకు అవసరమైన ఆదేశాలను కూడా ఇస్తున్నాడని కోర్టుకు వివరించింది. అతడు పాకిస్థాన్‌లోనే ఉన్నాడని సమాచారం ఉందని, ఉద్దేశపూర్వకంగానే భారత్‌కు దూరంగా ఉంటూ అరెస్టు నుంచి తప్పించుకుంటున్నాడని చీ×ూ తెలిపింది. పాకిస్థాన్‌లోని పంజాబ్ ప్రావిన్స్‌లోని సర్గోధాకు చెందిన వ్యక్తిగా హఫీజ్ సయీద్‌ను చీ×ూ తన దరఖాస్తులో పేర్కొంది.

# సంజీవని ప్రాజెక్టు ప్రజారోగ్యంలో గేం ఛేంజర్

-మొదటిపేజీ తరువాయి

కేంద్ర మంత్రి ప్రారంభించారు. 9 సీసీ బ్లాకులు, 12 పబ్లిక్ హెల్త్ ల్యాబ్‌లను వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీఎంతో పాటు రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), స్థానిక ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా డిసెంబరు నుంచి ప్రారంభించబోతున్న సంజీవని ప్రాజెక్టు ప్రజారోగ్యంలో గేం ఛేంజర్ కాబోతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రిడిక్టివ్-ప్రివెంటివ్-క్యూరేటివ్-కాస్ట్ ఎఫెక్టివ్‌తోపాటు సంజీవిని ప్రాజెక్టు తీసుకొచ్చామని. జనవరి-1 నుంచి ప్రజల హెల్త్ రికార్డులను డిజిటలైజ్ చేస్తున్నామని అన్నారు. కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జేపీ నడ్డా నాయకత్వంలో ప్రతి ఒక్కరి ఆరోగ్యం మరింత మెరుగవుతుందనే నమ్మకం ఉందన్నారు. రాష్ట్రంలో వైద్యారోగ్యానికి నిధులు కేటాయించిన ప్రధాని మోదీ, కేంద్ర ఆరోగ్య మంత్రి నడ్డాకు ధన్యవాదాలు తెలిపారు. ఇది డబుల్ ఇంజిన్ సర్కార్ వల్లే సాధ్యమైందని చెప్పారు. గత 12 ఏళ్లుగా వైద్య రంగంలో కేంద్రం అనేక విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిందని తెలిపారు.

ప్రపంచానికి కోవిడ్ వ్యాక్సిన్ అందించిన ఘనత భారత దేశానిది, ప్రధాని నరేంద్ర మోదీది అని అన్నారు. 51 వేల మెడికల్ సీట్ల నుంచి రెండింతల కంటే ఎక్కువగా మెడికల్ సీట్లు పెంచారని చెప్పారు. మంగళగిరి ఎయిమ్స్?ను అద్భుతంగా అభివృద్ధి చేస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. జన ఔషధి కేంద్రాల ద్వారా పేదలకు మందులు ఇస్తున్నారని, అభా కార్డుల ద్వారా మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని వివరించారు. అమరావతి గురించి లడ్డాఖ్?లో చర్చించుకుంటున్నారని- ఇటీవల ఇందుకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోందని అన్నారు. అమరావతికి అన్ని చోట్లా అన్ని ప్రాంతాల్లో గుర్తింపు వచ్చిందని చెప్పారు.

### ఎక్కడికి వెళ్లినా అమరావతి గురించే చర్చ

భవిష్యత్తులో ఎక్కడికి వెళ్లినా అమరావతి గురించి చర్చించుకునే రోజు వస్తుందని సీఎం చంద్రబాబు తెలిపారు. ఫస్ట్ క్వాంటం కంప్యూటర్ అమరావతిలోనే ప్రారంభం కానుందని అన్నారు. అమరావతి క్వాంటం బయో వ్యాలీ ఏర్పాటు చేస్తున్నామని, అమరావతి క్వాంటం బయో వ్యాలీకి జాతీయ గుర్తింపు ఇవ్వాలని కేంద్రాన్ని కోరుతున్నామని అన్నారు. ఏఐ ప్రొఫెషనల్స్?ను సిద్ధం చేస్తున్నామని యువతకు శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. ఫార్మా రంగానికి ఏపీ చిరునామాగా ఉందని, మెడ్ టెక్ పార్క్ ద్వారా మెడికల్ ఎక్విప్మెంట్ ను ఉత్పత్తి చేస్తున్నామని చెప్పారు. వంటగది ఫార్మసీగా ఆహారమే ఔషధంగా భావించాలని దానికి అనుగుణంగా ఆహార అలవాట్లు మార్చుకోవాలని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు.

ఈ సంప్రదాయ పద్ధతులను పాటిస్తూనే టెక్నాలజీని అందిపుచ్చుకుంటే వైద్యారోగ్య రంగంలో మెరుగైన సేవలు అందించగలమని చంద్రబాబు అన్నారు. వైద్యారోగ్య రంగంలోనే కాదు, టెక్నాలజీని అందిపుచ్చుకుంటే వచ్చే 10 ఏళ్లల్లో అద్భుతమైన ప్రగతిని సాధించగలమని అన్నారు. వైద్యారోగ్యంతోపాటు వివిధ రంగాల్లో ఏపీని అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. కేంద్ర సహకారం రాష్ట్ర సంకల్పం ప్రజల భాగస్వామ్యంతో ఏపీ నెంబర్-1 స్థానంలో నిలుస్తుందన్నారు. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు చేసే అభివృద్ధి- సంక్షేమ కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలి కలిసి రావాలని కోరారు. యోగా, ప్రాణాయామం, ధ్యానం వంటివి తప్పనిసరిగా ఆచరించాలని- యోగాభ్యాసంతో ఎనర్జీ లెవల్స్ పెరుగుతాయని చంద్రబాబు పేర్కొన్నారు. హెల్తీ-వెల్తీ-హ్యాపీ ఆంధ్రప్రదేశ్ దిశగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామని- ఇందుకు వైద్య విద్యార్థులు, ప్రజలు కలిసిరావాలని చంద్రబాబు కోరారు.

### పేద, మధ్యతరగతి వర్గాలకు గణనీయంగా తగ్గనున్న ఖర్చు

"500 బెడ్లతో క్రిటికల్ కేర్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. పేద, మధ్యతరగతి వర్గాలకు గణనీయంగా ఖర్చు తగ్గుతుంది. రాష్ట్రంలో ఆరోగ్య రంగాన్ని మరింత పటిష్టం చేస్తాం. సంజీవని ప్రాజెక్టు గేమ్‌ఛేంజర్‌గా మారబోతోంది. ప్రధాని మోదీ ఆధ్వర్యంలో ఆయుష్మాన్ భారత్‌గా మారబోతోంది. ఆయుష్మాన్ భారత్ పథకంతో చాలామందికి ప్రయోజనం చేకూరుతుంది. నడ్డా నాయకత్వంలో ఆరోగ్య రంగంలో కొత్త ఆవిష్కరణలు వచ్చాయి. ఆరోగ్య రంగంలో పెను మార్పులకు డబుల్ ఇంజిన్ సర్కారే కారణం. అర్హులైన వారికి రూ.5 లక్షల ఆరోగ్య బీమా. 2047 నాటికి ప్రపంచంలోనే మన దేశం ప్రథమ స్థానంలో ఉండాలి" అని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

"కేంద్ర సహకారం, రాష్ట్ర సంకల్పం, ప్రజల భాగస్వామ్యంతో ఏపీ దేశంలోనే నెంబర్ 1 స్థానంలో నిలుస్తుంది. ప్రభుత్వం వైద్య సేవలు అందిస్తుంది. ప్రజలు తమ జీవనశైలి, ఆహారపు అలవాట్లను మార్చుకోవాలి. వ్యాధుల నివారణకు సేంద్రీయ వ్యవసాయం విధానమే అత్యుత్తమ మార్గం. ప్రతి ఒక్కరు ఆర్గానిక్ ఆహారంతో పాటు యోగా, వ్యాయామం చేయాలి. ప్రాణాయామం ప్రతి ఒక్కరి దైనందిన జీవితంలో భాగం కావాలి. ఎంత ఒత్తిడి ఉన్నా రోజులో కేవలం 10 నిమిషాలు ప్రాణాయామం చేయాలి. ప్రాణాయామం, ధ్యానం చేస్తే ఎనర్జీ లెవెల్స్ అద్భుతంగా ఉంటాయి. 'హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీ' లక్ష్య సాధనలో వైద్య విద్యార్థులు ప్రధాన సారథులుగా నిలవాలి."

అత్యవసర పరిస్థితుల్లో మెరుగైన చికిత్స : అయితే కొత్తగా అందుబాటులోకి వచ్చిన క్రిటికల్ కేర్ బ్లాకుల్లో అత్యాధునిక ఆపరేషన్ థియేటర్లు, అల్ట్రాసౌండ్ సదుపాయాలతో పాటు కార్డియాలజీ, నెఫ్రాలజీ, న్యూరాలజీ, న్యూరోసర్జరీ వంటి కీలక విభాగాల సేవలు అందుతాయి. అత్యవసర పరిస్థితుల్లో మెరుగైన చికిత్స అందించేందుకు ఇవి కీలకంగా మారుతాయి. కేంద్రం మంజూరు చేసిన 26 ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ ల్యాబరేటరీల్లో ఇప్పటికే 14 పనిచేస్తున్నాయి. తాజాగా మిగిలిన ల్యాబరేటరీలు కూడా అందుబాటులోకి వచ్చాయి. దీంతో మైక్రోబయాలజీ, హీమటాలజీ వంటి కీలక పరీక్షలు జిల్లా స్థాయిలోనే నిర్వహించే అవకాశం ఏర్పడుతుంది. జిల్లా స్థాయిలోనే వ్యాధులను ముందుగానే గుర్తించేందుకు ఐపీహెచ్ ల్యాబరేటరీలు దోహదపడనున్నాయి. ముఖ్యంగా వివిధ రకాల వ్యాధుల నిర్ధారణలో అవసరమైన పరీక్షలు అందుబాటులోకి రావడంతో ప్రజలకు వేగంగా వైద్య సేవలు అందే అవకాశం ఉంటుంది. వైద్య మౌలిక వసతులను క్రమంగా విస్తరిస్తూ ప్రభుత్వ ఆస్పత్రుల్లో సేవల సామర్థ్యాన్ని పెంచే దిశగా ఈ ప్రాజెక్టులు కీలక అడుగుగా నిలవనున్నాయి.

# పాదయాత్రే.. సర్వరోగనివారిణి....

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ రాజకీయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఇటీవల క్యాడర్‌తో, నేతలతో మాట్లాడేటప్పుడు కళ్లు మూసుకుందాం.. కాలం గడిచిపోతుంది అనే ఊతపదాన్ని పదే పదే వాడుతుండటం తీవ్ర చర్చనీయాంశమవుతోంది. అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వాన్ని నిత్యం క్షేత్రస్థాయిలో ఎండగట్టడం, ప్రజల్లో ఉండి నిరసనలు చేయడం కంటే.. ఐదేళ్ల కాలాన్ని దాటవేయడమే ప్రధాన వ్యూహంగా ఆయన భావిస్తున్నట్లు కనిపిస్తోంది. మరో ఏడాది ఓపిక పడితే కళ్లు మూసుకునేలోపు పాదయాత్ర సమయం వచ్చేస్తుందని, ఆ ఒక్క పాదయాత్ర చేస్తే చాలు మళ్లీ ఓటర్లు బ్రహ్మరథం పడతారని క్యాడర్‌కు నూరిపోస్తున్నారు. అయితే, వైసీపీ ప్రస్తుతం ఎదుర్కొంటున్న తీవ్రమైన రాజకీయ, సంస్థాగత సమస్యలకు పాదయాత్ర అనేది సర్వరోగ నివారిణి అని జగన్ నమ్మడం ఎంతవరకు సమంజసం?ఒకప్పుడు ఆంధ్రప్రదేశ్ రాజకీయంలో పాదయాత్రలకు ఒక ప్రత్యేకమైన గ్లామర్, ఆకర్షణ ఉండేవి. వైఎస్ రాజశేఖర రెడ్డి, చంద్రబాబు నాయుడు, ఆ తర్వాత వైఎస్ జగన్ చేసిన పాదయాత్రలు వారిని అధికార పీఠం ఎక్కించాయన్నది పచ్చి నిజం. కానీ, ఒకే రాజకీయ వ్యూహం ప్రతిసారీ పలికిస్తుందనుకోవడం పొరపాటే. 2019 నాటికి ఉన్న పరిస్థితులు, సోషల్ మీడియా ప్రభావం, ఓటర్ల మానసిక స్థితి వేరు.. నేటి పరిస్థితులు వేరు. ఒకప్పుడు పర్యటనల ద్వారా ప్రజలను కలవడం కొత్తగా ఉండేది, కానీ ఇప్పుడు డిజిటల్ యుగంలో నాయకుడి ప్రవర్తన, ప్రతిస్పందనలు ప్రతిరోజూ ప్రజల వద్దకే చేరుతున్నాయి. కేవలం ఎన్నికల ముందు ఐదు వేల కిలోమీటర్లు నడిచేస్తే అధికార పీఠం దక్కేంత అమాయకంగా నేటి ఓటర్లు లేరు.ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడటం, క్షేత్రస్థాయిలో కేడర్‌ను ముందుకు నడిపించడం ప్రధాన బాధ్యత. కానీ, "కళ్లు మూసుకుంటే ఐదేళ్లు గడిచిపోతాయి అనే ధోరణి పార్టీ ద్వితీయ శ్రేణి నాయకత్వాన్ని, కార్యకర్తలను తీవ్ర నిరాశకు గురిచేస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చోటుచేసుకుంటున్న పరిణామాలు, కేసులు, స్థానిక వివాదాల్లో తమకు అండగా నిలబడే నాయకత్వం కరువైందనే భావన వైసీపీ శ్రేణుల్లో ఉద్భవిస్తోంది. ప్రజా పోరాటాలు చేయకుండా,



కేవలం తాడేపల్లి ప్యాలెస్‌కే పరిమితమై ఎన్నికల ముందు వస్తా అని చెప్పడం వల్ల పార్టీ క్షేత్రస్థాయి పునాదులు మరింత బలహీనపడే ప్రమాదం ఉందనే విశ్లేషణలు వస్తున్నాయి.నేటి ఓటర్లు, ముఖ్యంగా జెన్ జీ, తటస్థ ఓటర్లు ఒక నాయకుడు నిరంతరం ఎలా స్పందిస్తున్నాడు, అసెంబ్లీకి వెళ్తున్నారా లేదా, ప్రజా సమస్యలపై ఎలాంటి ప్రతిపాదనలు ఇస్తున్నారనేది గమనిస్తున్నారు. 2019లో ఇచ్చిన హామీలు, ఆ తర్వాత ఐదేళ్ల పాలనను అనుభవించిన ప్రజలు, ఇప్పుడు కేవలం ఓదార్పులు లేదా సుదీర్ఘ నడకలకే ఓటేస్తారని భావించడం రాజకీయ అపరిపక్వత కిందకే వస్తుంది. పాదయాత్రలకు ఉన్న వాల్యూ కాలక్రమేణా తగ్గిపోయింది. పవన్ కల్యాణ్ చేసిన వారాహి యాత్ర లేదా లోకేష్ చేసిన యువగళం పాదయాత్రలు సైతం సాంప్రదాయ పాదయాత్రల రూపురేఖలను మార్చేశాయి. ఈ నేపథ్యంలో జగన్ పాత తరహా పాదయాత్రనే మళ్లీ నమ్ముకోవడం పెద్ద రిస్క్.వైసీపీ ఎదుర్కొంటున్న అసలు సమస్య పాదయాత్ర లేకపోవడం కాదు. ప్రతి చిన్న విషయానికీ అధినేతపైనే ఆధారపడే సంస్కృతి ఉంది. ఇలాంటి సమయంలో కళ్లు మూసుకుందాం అనే మంత్రం జపిస్తే.. రాబోయే రోజుల్లో క్షేత్రస్థాయిలో పార్టీ ఉనికికే ప్రమాదం వస్తుంది. ప్రతిపక్ష హోదా కూడా దక్కని స్థితిలో ఉన్న పార్టీకి, నిరంతర ప్రజా ఉద్యమాలే ఊపిరి పోస్తాయి తప్ప, రాబోయే పాదయాత్ర కోసం చేసే నిరీక్షణ కాదు. జగన్ మోహన్ రెడ్డి పాదయాత్ర ను ఒక మాయాజాలంగా భావిస్తున్నారు. కానీ రాజకీయాల్లో కాలం దానంతట అదే మాయలు చేయదు. ప్రజా సమస్యలపై పోరాడకుండా, కేవలం కళ్లు మూసుకుని కాలం గడిపేస్తే మళ్లీ జనం ఓటేస్తారనుకోవడం రాజకీయ భ్రమ మాత్రమే. 2029 నాటికి రాజకీయ సమీకరణాలు, జనాభా మార్పులు, ఓటర్ల ప్రాధాన్యతలు ఎలా ఉంటాయో అంచనా వేయకుండా, ఒకే సెంటిమెంట్‌ను పదే పదే నమ్ముకుంటే అది వైసీపీకే పెద్ద దెబ్బగా మారే అవకాశం ఉందనేది రాజకీయ విశ్లేషకుల స్పష్టమైన అభిప్రాయం

# చిన్న శీను ఓపెనర్ మాత్రమే!

**విజయనగరం :** ఉత్తరాంధ్ర రాజకీయాల్లో వైఎస్ఆర్‌సీపీ ఉనికి ప్రశ్నార్థకంగా మారుతోంది. దీనికి క్షేత్రస్థాయి పరిణామాలు బలం చేకూరుస్తున్నాయి. విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో దశాబ్దాల పాటు రాజకీయాన్ని శాసించిన ఉద్దండులైన సీనియర్ నేతలు సైతం ఇప్పుడు వైసీపీ జెండా మోసేందుకు వెనుకంజ వేస్తున్నారు. గత ఎన్నికల్లో అధికార దర్పం, అపరిమితమైన ఆర్థిక బలం, పటిష్టమైన యంత్రాంగం ఉండి కూడా దాదాపుగా ప్రతి నియోజకవర్గంలో 50 వేల ఓట్లకు పైగా భారీ వ్యత్యాసంతో ఓడిపోవడం సదరు నేతల ఆత్మవిశ్వాసాన్ని కోలుకోలేని దెబ్బతీసింది. ఆ ఘోర పరాభవం తర్వాతే అనేకమంది సీనియర్లు సైలెంట్ అయిపోగా, మరికొందరు ఇప్పటికే పార్టీకి గుడ్ బై చెప్పారు.ఉత్తరాంధ్ర సామాజిక సమీకరణాలను, ప్రజల ఆలోచనా ధోరణిని నిశితంగా పరిశీలిస్తే.. వైఎస్ఆర్‌సీపీ మళ్లీ పూర్వవైభవాన్ని పుంజుకోవడం దాదాపు అసాధ్యమనే భావన రాజకీయ వర్గాల్లో బలంగా నాటుకుపోయింది. దీంతో తమ సుదీర్ఘ రాజకీయ అనుభవంతో పరిస్థితిని ముందే అంచనా వేసిన



సీనియర్ నాయకులు ఒక వ్యూహాత్మక నిర్ణయానికి వచ్చారు. తాము ప్రత్యక్ష రాజకీయాల నుంచి గౌరవప్రదంగా రిటైర్మెంట్ ప్రకటించడం లేదా క్రియాశీల పాత్ర నుంచి తప్పుకోవడం ఒక మార్గమైతే.. తమ వారసులను, ద్వితీయ శ్రేణి నాయకత్వాన్ని కూటమి పార్టీలైన టీడీపీ లేదా జనసేనలోకి పంపించడం మరో ప్రత్యామ్నాయంగా ఎంచుకుంటున్నారు.ముఖ్యంగా విజయనగరం, విశాఖ జిల్లాల్లో బారీ స్థాయిలో సాగుతున్న ఈ వలసలు కేవలం ఆరంభం మాత్రమే. స్థానిక సంస్థల ఎన్నికల సమయం దగ్గర పడుతుండటంతో ప్రాదేశిక, పురపాలక వర్గాల్లో ఉనికి కాపాడుకోవడానికి స్థానిక నేతలు డిఫెన్స్‌లో పడ్డారు. వైసీపీ గుర్తుపై పోటీ చేస్తే గెలుపు అవకాశాలు శూన్యమని భావిస్తున్న వీరు, కూటమిలోని ఏ పార్టీ తలుపు తడితే ఆ పార్టీలో చేరేందుకు సిద్ధపడుతున్నారు. అధికారంలో ఉన్న కూటమి మద్దతు లేకుండా క్షేత్రస్థాయిలో రాజకీయాలు చేయడం సాధ్యం కాదనే స్పష్టత రావడంతో, క్యాడర్ మొత్తం ఒక్కొక్కటిగా ఖాళీ అవుతోంది.పార్టీ కేంద్రీకృత నాయకత్వ శైలి, ఎన్నికల ఫలితాల తర్వాత కనీస దిశానిర్దేశం లేకపోవడం కూడా ఈ సీనియర్ల నిష్క్రమణకు వేగవంతం చేస్తోంది. ఏ రాజకీయ పార్టీకైనా క్షేత్రస్థాయి నాయకులే ఆయువుపట్టు. కానీ ఉత్తరాంధ్ర వ్యాప్తంగా అగ్రనేతల నుంచి క్షేత్రస్థాయి ప్రసిద్ధ ముఖాల వరకు అందరూ జెండా ఎత్తేస్తుండటంతో వైసీపీ పూర్తిగా దెబ్బతింది. రాబోయే స్థానిక పోరు ముగిసేనాటికి ఉత్తరాంధ్రలో వైఎస్ఆర్‌సీపీ బోర్డు తిప్పేయడం లేదా నామమాత్రపు స్థానానికి పరిమితం కావడం ఖాయంగా కనిపిస్తోంది.

## వచ్చే ఐదేళ్లలో రూ.64 వేల కోట్లతో ఆరోగ్య వ్యవస్థ బలోపేతం

-మొదటిపేజీ తరువాయి

వ్యాఖ్యానించారు. ప్రజారోగ్యానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని నడ్డా చెప్పారు. ఏపీలో రూ.1,271 కోట్లతో 24 క్రిటికల్ బ్లాకులు, 25 ఇంటిగ్రేటెడ్ ల్యాబ్‌లు, 45 ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు నిర్మించబోతున్నామని తెలిపారు. క్రిటికల్ కేర్ బ్లాక్‌ను ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో కేంద్రమంత్రి మాట్లాడారు. చంద్రబాబుతో కలిసి క్రిటికల్ కేర్ బ్లాక్‌లు, ఇంటిగ్రేటెడ్ ల్యాబ్‌లు ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు.

గత దశాబ్ద కాలంగా దేశంలో ఎన్నో ఆరోగ్య విధానాలు తీసుకొచ్చామని కేంద్రమంత్రి జేపీ నడ్డా అన్నారు. ఆరోగ్య వ్యవస్థలను బలోపేతం చేసే ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నందుకు గర్విస్తున్నానన్నారు. ఆరోగ్య మౌలిక సదుపాయాల కల్పనలో ఇదో ముందడుగు చేశారన్నారు. ఇలాంటి కార్యక్రమాల రూపకల్పనలో కీలకపాత్ర పోషించిన చంద్రబాబుకు అభినందనలు తెలిపారు. కొవిడ్ తర్వాత ఆరోగ్య వ్యవస్థలను పటిష్టం చేయడంపై మోదీ దృష్టి సారించారన్నారు. వచ్చే ఐదేళ్లలో రూ.64 వేల కోట్లతో ఆరోగ్య వ్యవస్థలను బలోపేతం చేయబోతున్నామన్నారు. వంటగదే ఫార్మసీ, ఆహారమే ఔషధమని చంద్రబాబు తరచూ చెబుతారని, అది అక్షరాలా నిజమని జేపీ నడ్డా పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎంపీ కేశినేని చిన్ని, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

### మిషన్ ఇంద్రధనుస్సులో ఏపీ అగ్రస్థానంలో

అలాగే వ్యాధి వచ్చాక నయం చేయడం కాకుండా, 2017 జాతీయ ఆరోగ్య విధానం ప్రకారం ప్రివెంటివ్, ప్రమోటివ్ వంటి వైద్య విధానాలకు పెద్దపీట వేసినట్లు చెప్పారు. యు-విన్ టెక్నాలజీ ద్వారా పిల్లలకు పుట్టినప్పటి నుంచి 16 ఏళ్ల వయసు వచ్చే వరకూ 27 డోసుల వ్యాక్సినేషన్‌ను డిజిటల్‌గా పర్యవేక్షిస్తున్నారు. మిషన్ ఇంద్రధనుస్సులో ఏపీ అగ్రగామిగా నిలిచిందని, ఇందుకు కృషి చేసిన వారికి అభినందనలు తెలిపారు. 30 ఏళు దాటిన ప్రతి ఒక్కరికీ హైపర్‌టెన్షన్, డయాబెటిస్, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ల కోసం పెద్దఎత్తున స్క్రీనింగ్ నిర్వహిస్తున్నారని చెప్పారు. దేశంలో వైద్యం కోసం ప్రజలు తమ సొంత జేబు నుంచి వెచ్చించే ఖర్చు 2014-15 నాటికి 62% ఉండగా, అది ఇప్పుడు 43.4 శాతానికి పడిపోయిందని అన్నారు. కేవలం 12 ఏళ్లలో దేశవ్యాప్తంగా 23 ఎయిమ్స్ సంస్థలు రాగా, మంగళగిరి ఎయిమ్స్ 960 పడకలతో అత్యుత్తమ వైద్య సేవలు అందిస్తోంది. సిద్ధార్థ, అనంతపురం వైద్య కళాశాలల్లో సూపర్ స్పెషాలిటీ బ్లాకుల కోసం రూ.300 కోట్లు వెచ్చించినట్లు తెలిపారు.

## డీఎస్సీ నియామకాల్లో ప్రభుత్వం అర్హతకు పెద్దపీట

-మొదటిపేజీ తరువాయి

ఆయన సెమీఫైనల్ పోరాటానికి సంబంధించిన వీడియోలు ఇప్పటికీ దూరదర్శన్‌లో ఉన్నాయని స్పష్టం చేశారు. రాష్ట్రం గర్వించే క్రీడాకారుడిని అవమానించే ప్రచారాన్ని జగన్ ఇప్పటికైనా ఆపాలని హితవు పలికారు. అసలు వాస్తవాన్ని ప్రజలకు తెలియజేసేలా పెద్ద అప్పలరాజుపై ఫేక్ ప్రచారం అసలు వాస్తవం పేరుతో లోకేశ్ ఎక్స్ వేదికగా వీడియోను రిలీజ్ చేశారు.

మరోవైపు మంత్రి నారా లోకేశ్‌ను విమర్శించే స్థాయి కొడాలి నానికి లేదని మంత్రి వాసంశెట్టి సుభాశ్? విమర్శించారు. 7వ తరగతి కూడా పాస్ కాని నానికి విద్యారంగం, డీఎస్సీపై మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. ప్రజా సమస్యలపై చర్చించేందుకు అసెంబ్లీకి వచ్చే దమ్ము వైఎస్సార్సీపీ నేతలకు లేదని ఆక్షేపించారు. 11 సీట్లకు ఘోరంగా పడిపోయినా జగన్?కు ఇంకా బుద్ధి రాలేదని, కొడాలి నాని లాంటి నేతల వల్లే ఆ పార్టీ ఘోర పరాజయం పాలైందని పేర్కొన్నారు.

## వినాయక చవితికి కిటకిటలాడుతున్న మార్కెట్లు



వినాయక చవితి అంటేనే పెద్ద పండుగ. నెల రోజుల ముందు నుంచే సందడి నెలకొంటుంది. ఈ నెల 14న జరగబోయే ఈ పర్వదినం కోసం విభిన్న రకాల వినాయక విగ్రహాలు రూపుదిద్దుకుంటున్నాయి.

పందిళ్లు, వీధులు, బహుళ అంతస్తు భవనాల్లోనూ ఉత్సవాల సన్నాహాలు జోరందుకున్నాయి. పర్యావరణహితం కోసం మట్టి విఘ్నేశ్వరుడ్నే పూజించాలన్న ఆసక్తి ప్రజల్లో పెరుగుతోంది. గణేశ్ ఉత్సవాలపై మంత్రులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, అనిత సమీక్షా సమావేశం నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు.

### కొనుగోలుదారులతో కిటకిట

వినాయక చవితి సందర్భంగా మార్కెట్లన్నీ కొనుగోలుదారులతో కిటకిటలాడుతున్నాయి. చవితి వేడుకలకు ఒకరోజే సమయం ఉండడంతో మార్కెట్లకు పెద్ద సంఖ్యలో జనం తరలిరావడం వల్ల సందడి వాతావరణం నెలకొంది. గతంతో పోలిస్తే పూజా సామగ్రి ధరలు మరింత పెరిగాయని ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. అలాగే గణేశుని మట్టి బొమ్మలు సైజును బట్టి రూ.30 నుంచి రూ.200 మధ్య ధరల్లో అమ్ముతున్నారని కొనుగోలుదారులు వాపోతున్నారు.

### కొనుగోళ్లు పెరగడంతో

వినాయక విగ్రహాలు, పూజా సామగ్రి, మోదకాలు, పండ్లు, పువ్వుల అమ్మకాలు పెరగడంతో చిన్న, మధ్య తరహా వ్యాపారుల్లో ఆశావాదం నిండింది. గత సంవత్సరంతో పోలిస్తే అమ్మకాలు మెరుగ్గా ఉన్నాయి. "వినాయకుడు వచ్చి మా వ్యాపారాలకు కూడా శుభం కలిగిస్తాడని నమ్మకంగా ఉన్నాం" అని వ్యాపారులు ఆనందంగా చెబుతున్నారు. పండుగ సమయంలో కొనుగోళ్లు పెరగడంతో మార్కెట్లలో సందడి నెలకొంది.

### ఎస్పీలతో టెలికాన్ఫరెన్స్

గణేష్ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని హోం మంత్రి అనిత ఆదేశించారు. రాష్ట్రంలోని జిల్లాల ఎస్పీలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన మంత్రి, గణేష్ ఉత్సవాల నిర్వహణ, మండపాలు, ఊరేగింపులకు అనుమతులపై సుదీర్ఘంగా చర్చించారు. అనుమతుల కోసం అమలు చేస్తున్న సింగిల్ విండో విధానంపై ఉత్సవ కమిటీలు, ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. మండపాలు, ఊరేగింపుల విషయంలో నిబంధనలను ప్రజలకు వివరించి ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. నిన్న సీఎం చంద్రబాబు సమక్షంలో జరిగిన శాంతి భద్రతల సమీక్షలోని అంశాలపై కూడా ఎస్పీలతో చర్చించిన అనిత శాంతి భద్రతల పరిరక్షణలో ఎక్కడా నిర్లక్ష్యానికి తావులేదని స్పష్టం చేశారు.

### అధిక ఛార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు

వినాయక చవితి సందర్భంగా ప్రయాణికుల నుంచి అధిక ఛార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవని రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హెచ్చరించారు. పండుగ రద్దీ దృష్ట్యా ప్రైవేట్ బస్సులపై ప్రత్యేక నిఘా పెట్టాలని, అధిక ఛార్జీల వసూళ్లపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రయాణికులను దోపిడీ చేస్తే సహించేది లేదని స్పష్టం చేసిన మంత్రి, వాహనాలు 80 కిలోమీటర్ల వేగం దాటకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రయాణికుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, నిబంధనలు ఉల్లంఘించే బస్సులను సీజ్ చేయాలని ఆదేశించారు. అధిక ఛార్జీలు వసూలు చేసే ప్రైవేట్ బస్సులపై ప్రయాణికులు వెంటనే ఫిర్యాదు చేయాలని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పిలుపునిచ్చారు.

### ముఖ్యమైన జాగ్రత్తలు

వినాయక చవితి పండగ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ, ప్రజా భద్రత కోసం కొన్ని ముఖ్యమైన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. మట్టి వినాయక విగ్రహాలను మాత్రమే ఉపయోగించాలి. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలు నీటి కాలుష్యానికి దారితీస్తాయి. విసర్జన సమయంలో కృత్రిమ చెరువులు లేదా అధికారులు ఏర్పాటు చేసిన ప్రాంతాల్లోనే చేయాలని సూచిస్తున్నారు. విద్యుత్ దీపాలు, డెకరేషన్ల విషయంలో జాగ్రత్తగా ఉండాలి. శబ్ద కాలుష్యం నివారించి, లౌడ్ స్పీకర్లను నిర్ణీత సమయాల్లోనే ఉపయోగించాలి. పిల్లలు, వృద్ధుల భద్రతకు ప్రత్యేక శ్రద్ధ అవసరం. ఈ జాగ్రత్తలు పాటిస్తే పండగ ఆనందంగా, సురక్షితంగా జరుగుతుందని అధికారులు పేర్కొంటున్నారు.

# పునరావాసం పేరుతో పంపారు.. సమస్యలతో వదిలేశారు!

**సుంకేసుల నిర్వాసితుల గోడు.. ప్రత్యేక పంచాయతీ నుంచి మౌలిక వసతుల వరకు డిమాండ్లు**

**ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్‌ను కలిసిన నిర్వాసితులు**

ఎర్రగొండపాలెం : సెప్టెంబర్ 13 (ప్రకాశం – **మార్కాపురం జిల్లా ప్రతినిధి)**
వెలుగొండ ప్రాజెక్టు ముంపు గ్రామమైన సుంకేసుల పునరావాస కాలనీలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆ కాలనీ నిర్వాసితులు శనివారం ఎర్రగొండపాలెంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఎర్రగొండపాలెం శాసనసభ్యులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి "తాటిపర్తి చంద్రశేఖర్" ను మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యలను వివరించారు. ప్రాజెక్టు నిర్మాణం కోసం సొంత గ్రామాన్ని వదిలి పునరావాస కాలనీకి వచ్చిన తమకు ఇప్పటికీ అనేక సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కారం కాలేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.సుమారు 161 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న సుంకేసుల పునరావాస కాలనీకి ప్రత్యేక పంచాయతీ ఏర్పాటు చేయాలని నిర్వాసితులు కోరారు. గతంలో తండ్రులకు పట్టా స్థలాలు కేటాయించిన నేపథ్యంలో వారి పిల్లలు కూడా ఇళ్లు నిర్మించుకునేందుకు స్థలాలు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ప్లాట్లకు సంబంధించిన పట్టాలను అందరికీ ఒకే ప్రాంతంలో కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.అర్హత ఉన్న ప్రతి నిర్వాసితుడికి ఆర్‌డఆర్ ప్యాకేజీ పూర్తిస్థాయిలో మంజూరు చేయాలని, చర్చి



పక్కన ఉన్న కాలువపై కల్వర్టు నిర్మించాలని కోరారు. కాలనీలో పాఠశాలకు అవసరమైన నూతన భవనం నిర్మించాలని, ప్రజల రాకపోకలకు సౌకర్యంగా బస్‌షెల్టర్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.కాలనీలో నీటి కనెక్షన్ కల్పించాలని, ప్లాట్ల మధ్యలో ఉన్న భూమిని ప్రభుత్వం కొనుగోలు చేసి అర్హత ఉన్న వారికి స్థలాలు కేటాయించాలని కోరారు. కొండ వరకు ఉన్న ప్రాంతంలో కాంపౌండ్ వాల్‌ను పెంచాలని, కాలనీలో పోస్టాఫీస్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వివరించారు. నిర్వాసితులు వివరించిన సమస్యలను ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ సానుకూలంగా విని, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని



హామీ ఇచ్చారు. దీంతో తమ సమస్యల పరిష్కారంపై నిర్వాసితులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# తౌషిక్ మరణం నుంచి మౌలాబీ మృతివరకు.. తల్లి పోరాటం, వ్యవస్థ వైఫల్యం

**బిడ్డను కోల్పోయిన తల్లి న్యాయం కోసం పోరాడింది.. చివరకు అదే పోరాటం ఆమె ప్రాణాలను తీసిందా?**

**11 ఏళ్ల తౌషిక్ మృతి.. ఏడు నెలలుగా న్యాయం కోసం పోరాడిన తల్లి మౌలాబీ మృతి**

సింగరాయకొండ : సెప్టెంబర్ 13
**(ప్రకాశం – మార్కాపురం జిల్లా ప్రతినిధి)**
మూలగుంటపాడులోని నవోదయా కోచింగ్ సెంటర్‌లో హాస్టల్‌లో ఉంటూ ఆరో తరగతి చదువుతున్న 11 ఏళ్ల తౌషిక్ ఉరివేసుకుని మృతి చెందిన ఘటనపై అనుమానాలు వ్యక్తం చేస్తూ, తన బిడ్డకు న్యాయం చేయాలని తల్లి మౌలాబీ సుమారు ఏడు నెలలుగా పోరాడింది. కోచింగ్ సెంటర్ యాజమాన్యం బాలుడి మరణాన్ని ఆత్మహత్యగా పేర్కొనగా, తౌషిక్ తల్లి మాత్రం తన కుమారుడి మరణంపై మొదటి నుంచీ అనుమానాలు వ్యక్తం చేసింది. కలెక్టరేట్ ఎదుట ధర్నా, నిరాహార దీక్షలు చేస్తూ అధికారుల గడపలు తొక్కిన ఆమె.. తన బిడ్డ మరణానికి బాధ్యులెవరన్నది తేల్చాలని డిమాండ్ చేసింది. అయితే తన ఆవేదనకు తగిన స్పందన, న్యాయం లభించలేదన్న వేదనతో చివరకు ఆత్మహత్యాయత్నానికి పాల్పడి మృతి చెందింది. ఒక బాలుడి మరణానికి సమాధానం కోరుతూ పోరాడిన తల్లి కూడా ప్రాణాలు కోల్పోవడం.. ఈ కేసులో దర్యాప్తు, అధికారుల స్పందన, వ్యవస్థ పనితీరుపై తీవ్ర ప్రశ్నలను లేవనెత్తుతోంది.

**బిడ్డను చదివించాలన్న తల్లి కల.. కోచింగ్ సెంటర్‌లో విషాదంగా మారిన జీవితం**
నవోదయలో చదివితే బిడ్డ భవిష్యత్తు బాగుంటుందనే ఆశతో తల్లిదండ్రులు తౌషిక్‌ను కోచింగ్ సెంటర్‌కు పంపించారు. చదువు కోసం వెళ్లిన 11 ఏళ్ల బాలుడు, ఇంటికి శవమై తిరిగి రావడంతో ఆ కుటుంబం విషాదంలో మునిగిపోయింది. కోచింగ్ సెంటర్ యాజమాన్యం బాలుడు ఉరివేసుకుని మృతి చెందాడని తెలిపినప్పటికీ, తల్లి మాత్రం మొదటి నుంచీ పలు అనుమానాలను లేవనెత్తింది.

**"నా బిడ్డ ఆత్మహత్య చేసుకోడు".. తల్లి ప్రశ్నకు సమాధానం చెప్పింది ఎవరు?**
మరణానికి కొద్దిసేపటి ముందు తనతో బాలుడు ఉత్సాహంగా మాట్లాడాడని తల్లి చెబుతూ వచ్చింది. అలాంటి పరిస్థితిలో బాలుడు ఆత్మహత్య చేసుకున్నాడనే విషయాన్ని తాను నమ్మలేకపోతున్నానని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. తన అనుమానాలను నివృత్తి చేసి, అసలు నిజాన్ని వెలుగులోకి తీసుకురావాలని అధికారులను కోరింది. కానీ తల్లి లేవనెత్తిన ప్రతి ప్రశ్నకు సమగ్ర సమాధానం లభించిందా? అన్నది ఇప్పటికీ ప్రశ్నగానే మిగిలింది.

**నిజాన్ని వెతకాల్సిన దర్యాప్తు.. బాధితురాలి అనుమానాలనే వెంటాడిందా?**
తౌషిక్ మరణంపై జరిగిన దర్యాప్తు విషయంలోనూ మౌలాబీ పలు ఆరోపణలు చేసింది. కోచింగ్ సెంటర్ యాజమాన్యాన్ని కాపాడే ప్రయత్నం జరిగిందని, తన ఆరోపణలకు తగిన ప్రాధాన్యం ఇవ్వలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. అయితే ఇవి ఆరోపణలే కావడంతో,





వాటిపై స్వతంత్రంగా సమగ్ర దర్యాప్తు చేసి నిజానిజాలను వెలుగులోకి తీసుకురావాల్సిన బాధ్యత సంబంధిత అధికారులదే.

**శవంతో కలెక్టరేట్ ముందు తల్లి.. అయినా కదలని అధికార యంత్రాంగమా?**
తన బిడ్డకు న్యాయం చేయాలని మౌలాబీ శవంతో కలెక్టరేట్ ఎదుట ధర్నాకు దిగింది. ఇది కేవలం నిరసన కాదు.. తన బిడ్డ కోసం ఒక తల్లి చేసిన చివరి స్థాయి పోరాటంగా ఆమె చర్యలను కుటుంబ సభ్యులు, మద్దతుదారులు అభివర్ణించారు. నిరాహార దీక్షలు చేసింది. అధికారులను కలిసింది. తన ఆవేదనను పదేపదే వినిపించింది. అయినా ఆమె పోరాటానికి తక్షణ పరిష్కారం ఎందుకు దొరకలేదనే ప్రశ్న ఇప్పుడు వ్యవస్థను నిలదీస్తోంది.

**తల్లి గడపలు తొక్కింది.. అధికారుల గడపలు మాత్రం ఎందుకు తెరుచుకోలేదు?**
న్యాయం కోసం మౌలాబీ ఎన్నో కార్యాలయాల గడపలు తొక్కినట్లు కుటుంబం చెబుతోంది. ఒక బాధిత తల్లి నుంచి ఫిర్యాదు అందినప్పుడు ఆమె అనుమానాలను నివృత్తి చేయడం, దర్యాప్తు పురోగతిని వివరించడం, న్యాయపరమైన మార్గాన్ని చూపించడం అధికారుల బాధ్యత కాదా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**నిరాహార దీక్షతో మొదలైన పోరాటం.. ప్రాణత్యాగంతో ముగిసిన విషాదం**
బిడ్డను కోల్పోయిన తల్లి తన ఆకలి, నిద్ర, ఆరోగ్యాన్ని పక్కన పెట్టి న్యాయం కోసం పోరాడింది. చివరకు ఆత్మహత్యాయత్నానికి పాల్పడి, అనంతరం మృతి చెందడం మరింత విషాదాన్ని మిగిల్చింది. ఒక బాధితురాలి పోరాటం ఇంత దూరం వెళ్లే వరకు వ్యవస్థ ఎందుకు స్పందించలేదనే ప్రశ్నకు సమాధానం అవసరం.

**ఒక తల్లి కన్నీటిని పట్టించుకోని వ్యవస్థ.. చివరకు ఆమె ప్రాణం పోయిన తర్వాతైనా స్పందిస్తుందా?**
మౌలాబీ మృతి కేవలం ఒక వ్యక్తి మరణంగా చూడలేని పరిస్థితి ఏర్పడింది. తౌషిక్ మరణంపై న్యాయం కోసం తల్లి చేసిన దీర్ఘ పోరాటం, ఆమె చేసిన ఆరోపణలు, అధికారులను ఆశ్రయించిన విధానం, ఆమెకు అందిన స్పందన.. ఇవన్నీ సమగ్రంగా పరిశీలించాల్సిన అవసరం ఉంది.

**బాధితురాలి గొంతు వినిపించాల్సిన వ్యవస్థ.. ఆమెను చివరి అంచు వరకు ఎందుకు నెట్టింది?**
న్యాయం కోరిన బాధితురాలికి ధైర్యం చెప్పాల్సిన వ్యవస్థ, ఆమె అనుమానాలను పరిష్కరించాల్సిన దర్యాప్తు సంస్థలు, ఆమె ఫిర్యాదులను పరిశీలించాల్సిన అధికారులు.. తమ బాధ్యతలను ఎంతవరకు నిర్వర్తించారనే ప్రశ్న ఇప్పుడు ముందుకొస్తోంది. ఒక తల్లి తన బిడ్డ కోసం ప్రాణాలనే పణంగా పెట్టే స్థితికి చేరుకోవడం వ్యవస్థ స్పందనపై తీవ్రమైన ప్రశ్నను లేవనెత్తుతోంది.

**తౌషిక్ మృతిపై నిజం బయటపడకపోతే.. మౌలాబీ మరణానికి న్యాయం ఎలా?**
తౌషిక్ మరణం ఆత్మహత్యేనా? లేక మరేదైనా కారణం ఉందా? మృతికి ముందు ఏం జరిగింది? కోచింగ్ సెంటర్‌లో బాలుడి భద్రతకు సంబంధించిన పరిస్థితులు ఏమిటి? తల్లి చేసిన ఆరోపణలపై ఎలాంటి దర్యాప్తు జరిగింది? ఆమెకు అందించిన సమాధానాలు ఏమిటి? వంటి ప్రశ్నలకు స్పష్టమైన సమాధానాలు రావాల్సి ఉంది.

**ఇది తల్లి ఓటమి కాదు.. వ్యవస్థను అద్దంలో చూసుకోవాల్సిన సమయం**
మౌలాబీ మృతి ఆమె పోరాటానికి ముగింపు కావచ్చు. కానీ ఆమె లేవనెత్తిన ప్రశ్నలకు మాత్రం ముగింపు కాదు. ఒక బాలుడి మరణంపై న్యాయం కోరిన తల్లి చివరకు ప్రాణాలు కోల్పోయిన పరిస్థితి ఎందుకు వచ్చిందో తెలుసుకోవడం కూడా సమాజం, పాలనా వ్యవస్థ ముందున్న బాధ్యత.

**రెండు ప్రాణాలు పోయాయి.. ఇప్పుడు అయినా నిజం కోసం తలుపులు తెరుచుకుంటాయా?**
తౌషిక్ మరణానికి అసలు కారణం ఏమిటి?
మౌలాబీ ఎందుకు న్యాయం కోసం ప్రాణత్యాగం చేసే స్థితికి చేరుకుంది?
ఆమె చేసిన ఫిర్యాదులపై ఏం జరిగింది?
తల్లి లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానం చెప్పేది ఎవరు?
ఈ రెండు మరణాల వెనుక ఉన్న నిజం ఎప్పుడు వెలుగులోకి వస్తుంది?

**తౌషిక్‌కు న్యాయం.. మౌలాబీ పోరాటానికి సమాధానం.. ఇదే ఇప్పుడు అసలు డిమాండ్**
తౌషిక్ మరణంపై ఉన్న ప్రతి అనుమానాన్ని నిష్పక్షపాతంగా పరిశీలించి, మౌలాబీ చేసిన ఆరోపణలపై సమగ్ర దర్యాప్తు జరిపి, నిజానిజాలను ప్రజల ముందుంచాల్సిన అవసరం ఉంది. ఒక తల్లి ప్రాణం పోయిన తర్వాతైనా ఆమె గళం వినిపించాలి. తౌషిక్ మరణానికి సంబంధించిన నిజం వెలుగులోకి రావాలి. బాధిత కుటుంబానికి న్యాయం జరగాలి. అదే మౌలాబీ పోరాటానికి నిజమైన సమాధానం.

# పర్యావరణ పరిరక్షణకు గణపతి మట్టి విగ్రహాలను పూజిద్దాం.

**తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్...**

**తాడేపల్లిగూడెం సెప్టెంబర్ 12 (మీ వార్త ప్రతినిధి)**
పర్యావరణ పరిరక్షణ కోరుతూ
ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఏపీయూడబ్ల్యూజే) తాడేపల్లిగూడెం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలు పంపిణీకి శ్రీకారం చుట్టడం అభినందనీయమని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్,బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు.తాడేపల్లిగూడెం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద వినాయక చవితి పురస్కరించుకుని ప్రెస్ క్లబ్ సభ్యులకు జ్యోతి ఎడ్యుకేషనల్ సొసైటీ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన గణపతి మట్టి విగ్రహాలు,చవితి వ్రత పుస్తకాలను ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ప్రెస్ క్లబ్ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడే విధంగా ప్రజలంతా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను విడిచిపెట్టాలని,మట్టి విగ్రహాలను పూజించాలన్నారు. తద్వారా పర్యావరణాన్ని కాపాడడంతో పాటు రాబోయే తరాల వారికి మంచి వాతావరణం అందించే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వి చంద్రశేఖరం,ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మైలవరపు రవి కిరణ్, ప్రధాన కార్యదర్శి కొడమంచిలి ఆశీర్వాదరావు , ఉపాధ్యక్షులు షేక్ ఖాదర్ మహీధీన్, పూర్వాధ్యక్షులు చిక్కాల రామకృష్ణ, కోశాధికారి కాసాని వెంకటరత్నం, సహాయ కార్యదర్శి చిట్రోజు కృష్ణ, ప్రెస్ క్లబ్ ఎన్నికల సహాయ అధికారి కుదుళ్ల నారాయణరావు, ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు ఎన్ యల్లారావు, మణికంఠ,కూటమి నాయకులు పాల్గొన్నారు.



# హోం మంత్రి అనితకు మట్టి గణపతిని అందజేసిన శ్రీ ప్రకాష్ విద్యార్థులు



**(నక్కపల్లి, సెప్టెంబర్ 12 : ( మీ వార్త ప్రతినిధి) :**సెప్టెంబరు 12 : రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితకు శ్రీ ప్రకాష్ విద్యాసంస్థల విధ్యార్థులు మట్టి గణపతి ప్రతిమను అందజేశారు. శనివారం హోం మంత్రి క్యాంపు కార్యాలయంలో అనితను కలసిన విద్యార్థులు తాము స్వయంగా తయారు చేసిన వినాయకుని విగ్రహాన్ని ఆమెకు అందించారు. ఈ సందర్భంగా హోం మంత్రి అనిత మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణను సామాజిక బాధ్యతగా గుర్తించి శ్రీ ప్రకాష్ విద్యార్థులు ప్రజలను జాగృతి చేయడం అభినందనీయమన్నారు. వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా మట్టి గణపతి విగ్రహాలను పూజించాలని, పర్యావరణాన్ని పరిరక్షిందాం నినాదంతో శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాల పంపిణిని హోం మంత్రి స్వాగతించారు. ఈ సందర్భంగా శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల ప్రతినిధులు మాట్లాడుతూ గత ఇరవై ఏళ్లుగా తమ విద్యార్థులు తుని, పాయకరావుపేట జంట నగరాలలోని అధికారులకు, ప్రజాప్రతినిధులకు, నాయకులకు, తల్లిదండ్రులకు ఈ విగ్రహాలు ఉచితంగా అందించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు తమ వంతు కృషి చేస్తున్నామని తెలిపారు.

# ఆపదలో ఉన్నవారికి అండగా సీఎంఆర్‌ఎఫ్ ఆర్థిక భరోసా: ఎమ్మెల్యే బొలిశెట్టి



**తాడేపల్లిగూడెం సెప్టెంబర్ 12 (మీ వార్త ప్రతినిధి)** ఆపదలో ఉన్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా లభించే సహాయం లబ్ధిదారులకు భరోసా కల్పిస్తుందని ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు.శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎంఆర్‌ఎఫ్) చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 38 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.42,46,831 లు విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో ఇప్పటివరకు 1,138 మంది లబ్ధిదారులకు రూ. 7,33,45,229 లు ఆర్థిక సహాయం ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారంతో తాడేపల్లిగూడెం నియోజకవర్గ ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అందిస్తూ నిరంతరం అండగా నిలుస్తున్నామని, ఆపదలో ఉన్న కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నమన్నారు.ఈ కార్యక్రమంలో వర్తనపల్లి కాశీ, పుల్లా బాబీ,అడపా ప్రసాద్,చాపల రమేష్, పసుమర్తి రామ-లక్ష్మణ్,పాలూరి వెంకటేశ్వరరావు,చెరుకూరి జగత్ సోమశేఖర్,నీలపాల దినేష్ యాదవ్, మద్దాల మణికుమార్,బొడ్డు సాయిబాబా,కూటమి నాయకులు పాల్గొన్నారు.

# వినాయక మండపాల నిర్వాహకులతో అవగాహన సదస్సు

**వినాయక మండపాల వద్ద సీసీ కెమెరాలు తప్పనిసరి...**

**పోలవరం ఎస్ఐ పి. అప్పారావు**



**పోలవరం మీ వార్త సెప్టెంబర్ 12** వినాయక చవితి నవరాత్రుల నేపథ్యంలో పోలవరం పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ పి. అప్పారావు ఆధ్వర్యంలో వినాయక మండపాల నిర్వాహకులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండపాల వద్ద భద్రతా చర్యల్లో భాగంగా నిర్వాహకులు తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు తావులేకుండా నిబంధనలు పాటిస్తూ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని సూచించారు. పోలీసులకు నిర్వాహకులు సహకరించాలని కోరారు.

# హోం మంత్రి అనితకు మట్టి గణపతిని అందజేసిన శ్రీ ప్రకాష్ విద్యార్థులు,,



**పాయకరావుపేట, మీ వార్తా ప్రతినిధి,,సెప్టెంబరు 12** : రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితకు శ్రీ ప్రకాష్ విధ్యార్థులు మట్టి గణపతి ప్రతిమను అందజేశారు. శనివారం హోం మంత్రి క్యాంపు కార్యాలయంలో అనితను కలసిన విద్యార్థులు తాము స్వయంగా తయారు చేసిన వినాయకుని విగ్రహాన్ని ఆమెకు అందించారు. ఈ సందర్భంగా హోం మంత్రి అనిత మాట్లాడుతూ... పర్యావరణ పరిరక్షణను సామాజిక బాధ్యతగా గుర్తించి శ్రీ ప్రకాష్ విద్యార్థులు ప్రజలను జాగృతి చేయడం అభినందనీయమన్నారు. వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా మట్టి గణపతి విగ్రహాలను పూజించాలని, పర్యావరణాన్ని పరిరక్షిందాం నినాదంతో శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాల పంపిణీని హోం మంత్రి స్వాగతించారు. ఈ సందర్భంగా శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల ప్రతినిధులు మాట్లాడుతూ... గత ఇరవై ఏళ్లుగా తమ విద్యార్థులు తుని, పాయకరావుపేట జంట నగరాలలోని అధికారులకు, ప్రజాప్రతినిధులకు, నాయకులకు, తల్లిదండ్రులకు ఈ విగ్రహాలు ఉచితంగా అందించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు తమ వంతు కృషి చేస్తున్నామని తెలిపారు.

# అవార్డులు బాధ్యతను మరింత పెంచుతాయి.

యూటీఫ్ సన్మాన సభలో వక్తలు.





**అనంతగిరి,సెప్టెంబర్ 12 ( మీ వార్త )** గిరిజన ప్రాంతాలలో విద్యాభివృద్ధికి కృషి చేస్తూ, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు సాధించిన గురువులకు ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అనంతగిరి మండల శాఖ ఆధ్వర్యంలో ఘన సన్మానం జరిగింది.నరాజీ మల్లేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సభా కార్యక్రమంలో జిల్లా, మండల స్థాయి యూటీఫ్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా అల్లూరి జిల్లా మరియు రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు గ్రహించిన శెట్టి రాంబాబు (రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత,ఫిన్లాండ్ దేశంలో విద్యపై శిక్షణ పొందిన యూటీఫ్ సీనియర్ నాయకులు) మంగమ్మ (ప్రధాన ఉపాధ్యాయురాలు,అనంతగిరి గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాల-2),రొబ్బ సూర్యకాంతం (తెలుగు ఉపాధ్యాయుని,టోకూరు ఆశ్రమ పాఠశాల),ఉమశ్రీ (పులుసుమామిడి ఆదర్శ ప్రాథమిక పాఠశాల),బిబి విజయ (కాసీపట్నం ప్రాథమికోన్నత పాఠశాల),ఎల్బీ మంజునాథ్ (డముకు ప్రాథమిక పాఠశాల),మరియు మూతిబోయిన సురేష్ (బీంపోలు ప్రాథమిక పాఠశాల)లను సంఘ నాయకులు పుష్పగుచ్ఛం, మెమెంటోలు అందించి,దుస్సాలువలతో ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో వక్తలుగా పాల్గొన్న శివలింగపురం ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శెట్టి సుబ్బారావు,డిప్యూటీ ప్రధాన ఉపాధ్యాయులు గుజ్జెల కొండబాబు, లుంగపార్తి ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు తడబారికి బాలకృష్ణ మాట్లాడుతూ..గిరిజన విద్యార్థులను విద్యావంతులుగా తీర్చిదిద్దడంలోనూ,పాఠశాలల అభివృద్ధిలోనూ ఈ ఉపాధ్యాయుల పాత్ర అమోఘమైనదని కొనియాడారు.వినూత్న పద్ధతులతో బోధిస్తూ సమాజ సేవలో తమదైన శైలిని కనబరుస్తున్న వీరికి ఈ అవార్డులు వృత్తిపరంగా మరింత బాధ్యతను పెంచాయని,భవిష్యత్తులో వారు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ సన్మాన కార్యక్రమంలో యూటీఫ్ జిల్లా కార్యదర్శి పుడిగి దేముడు,జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ శెట్టి రాంబాబు,మండల అధ్యక్షులు బోనంగి సత్యనారాయణ పడాల్,మండల ప్రధాన కార్యదర్శి జన్ని దేముడు,ఉపాధ్యక్షులు సోమేల గంగరాజు,మహిళా అధ్యక్షులు వి.వి.ఉషారాణి, ట్రెజరర్ బి.విజయ్ కుమార్,జిల్లా కౌన్సిలర్స్ కమిడి ప్రసాద్,గార నారాయణ,పుడిగి నాగేశ్వరరావు,పి. శ్యామల,జె.శివ,చేపల వెంకట్రావు,శెట్టి మహేశ్వరి, బాకా అరుణ,స్వామి నాయుడు,కపాటి విజయకుమారి,పద్మావతి,తనూజ తదితర ఉపాధ్యాయులు,నాయకులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో వందకు వంద శాతం గెలవాలి

గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలి:.హోం మంత్రి అనిత



**పాయకరావుపేట,నక్కపల్లి,** సెప్టెంబర్ 12:- స్థానిక సంస్థల ఎన్నికల్లో చీణూా కూటమి వందకు వంద శాతం విజయాన్ని సాధించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత పిలుపునిచ్చారు. శనివారం నక్కపల్లి మండలంలోని తన నివాసం వద్ద టీడీపీ సమన్వయ కమిటీ, క్లస్టర్, యూనిట్ సభ్యులతో హోం మంత్రి సమావేశమయ్యారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పార్టీ శ్రేణులతో మంత్రి అనిత వివిధ అంశాలపై చర్చించి, ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై దిశానిర్దేశం చేశారు. ప్రతి నాయకుడు, కార్యకర్త గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. నాయకులందరూ పరస్పర సమన్వయంతో ముందుకు సాగాలని, ప్రజలకు మరింత చేరువ కావాలని తెలిపారు. ఇంటింటికి టీడీపీ కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా నిర్వహించాలని మంత్రి సూచించారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను కలవాలని, వారి సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ప్రజలతో మమేకమై పార్టీకి మరింత బలం చేకూర్చాలని పిలుపునిచ్చారు. పాయకరావుపేట నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని రంగాల్లో అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చామని అనిత తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని పేర్కొన్నారు.నేను, నా కుటుంబం పాయకరావుపేట నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటామని అన్నారు.ఈ సందర్భంగా నియోజకవర్గ సీనియర్ నాయకులు తమ అనుభవాలను తెలిపారు.

# 40 ఏళ్ల నిరీక్షణకు తెర.. గుండ్లకమ్మపై అభివృద్ధి వారధి!

నాలుగు దశాబ్దాల కలకు సాకారం





త్రిపురాంతకం : సెప్టెంబర్ 13
**(ప్రకాశం - మార్కాపురం జిల్లా ప్రతినిధి)**
నాలుగు దశాబ్దాలుగా ప్రజలు ఎదురుచూస్తున్న గుండ్లకమ్మ వాగుపై వంతెన ఎట్టకేలకు అందుబాటులోకి వచ్చింది. త్రిపురాంతకం మండలంలోని మిరియంపల్లి, ఆవులమంద, చందవరం రహదారిపై రూ.2.70 కోట్ల వ్యయంతో నిర్మించిన గుండ్లకమ్మ వాగు వంతెన, బీటీ రోడ్డును ప్రారంభించడంతో ప్రజల చిరకాల నిరీక్షణకు తెరపడింది.

**ప్రజల సమక్షంలో వంతెన ప్రారంభం**
వంతెన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎంపీ "మాగుంట శ్రీనివాస రెడ్డి"తో కలిసి దర్శి టీడీపీ ఇన్‌చార్జ్ "డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి" పాల్గొన్నారు. ఈ సందర్భంగా వంతెనను ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు.

**రాకపోకలకు ఇక మరింత సౌలభ్యం**
వంతెన అందుబాటులోకి రావడంతో మిరియంపల్లి, ఆవులమంద, చందవరం తదితర ప్రాంతాల ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం కానున్నాయి. ముఖ్యంగా వర్షాకాలంలో గుండ్లకమ్మ వాగు ఉద్ధృతంగా ప్రవహించే సమయంలో ప్రజలు ఎదుర్కొనే రాకపోకల ఇబ్బందులకు పరిష్కారం లభించనుంది.

**దశాబ్దాల సమస్యకు శాశ్వత పరిష్కారం**
నాలుగు దశాబ్దాలుగా వంతెన కోసం ఎదురుచూస్తున్న ప్రజల సమస్యకు రూ.2.70 కోట్లతో నిర్మించిన వంతెన శాశ్వత పరిష్కారంగా నిలిచింది. వంతెన నిర్మాణంతో పరిసర గ్రామాల మధ్య రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు ప్రాంతీయ అభివృద్ధికి కూడా దోహదపడనుంది.

**ప్రజా అవసరాలే కూటమి ప్రభుత్వ ప్రాధాన్యం**
ప్రజల అవసరాలను గుర్తించి, దీర్ఘకాలంగా పరిష్కారం కాని సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని నాయకులు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులను మెరుగుపరచడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.

**అభివృద్ధికి కొత్త వారధి**
నాలుగు దశాబ్దాల నిరీక్షణకు ముగింపు పలికిన గుండ్లకమ్మ వంతెన.. కేవలం రాకపోకలకు వారధిగానే కాకుండా పరిసర గ్రామాల అభివృద్ధికి కొత్త మార్గాన్ని చూపించే మౌలిక వసతిగా నిలిచింది. ప్రజల చిరకాల కల సాకారం కావడంతో స్థానికుల్లో హర్షం వ్యక్తమవుతోంది.

## పాలకొల్లు నియోజకవర్గ స్థాయిలో అన్ని శాఖల అధికారుల తో సమావేశం నిర్వహించిన మంత్రి నిమ్మల రామానాయుడు.

**పాలకొల్లు ; సెప్టెంబర్ 12 మీ వార్తా జిల్లా ప్రతినిధి.** నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై, శాఖల వారీగా సమీక్ష జరిపిన మంత్రి నిమ్మల. పాలకొల్లు నియోజకవర్గం ను అభివృద్ధి, సంక్షేమంలో ఆదర్శంగా నిలిపేలా అహర్నిశలు శ్రమిస్తున్నాను. కూటమీ ప్రభుత్వ రెండేళ్లలో అభివృద్ధి పనులకు అన్ని శాఖల పరంగా కోట్లాది రూపాయలు నిధులను తీసుకువచ్చాను. అధికారులు, ఉద్యోగులు అవినీతికి తావు లేకుండా పారదర్శకంగా ప్రజలకు మేలు జరిగేలా ప్రభుత్వ పరమైన సేవలందించాలి. గొడ్డలి పార్టీ ఐదేళ్ల ధ్వంసం, విధ్వంసంతో పాలన సాగగా, నేడు కూటమీ ప్రభుత్వంలో వికాసం వైపు పరుగులు పెడుతుంది. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని విధ్వంసం చేసిన గొడ్డలి పార్టీ కి రాజకీయాల్లో ఉండే అర్హత లేదు. గొడ్డలి పార్టీ ఐదేళ్ల పాలనలో పంట కాలువలు, మురుగు కాలవల్లో తట్ట మట్టి పని నోచుకోలేదు. కూటమి ప్రభుత్వంలో రైతులకు మేలు జరిగేలా కోట్లాది రూపాయలతో కాలువలు అభివృద్ధి పనులతో పాటు పుంత రోడ్లను నిర్మాణం చేసాం. గత టిడిపి ప్రభుత్వంలో పాలకొల్లులో దమయ్యపర్తి డ్రైన్ పనులను చేపట్టగా అడ్డుకున్న గొడ్డలి పార్టీ, అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మళ్లీ 16 కోట్లు వెచ్చించి పూర్తి చేశాం. గత టిడిపి ప్రభుత్వంలో వంద పడకల ప్రభుత్వాసుపత్రి భవననికి రూ. 12 కోట్లు తీసుకువస్తే, గొడ్డలి ప్రభుత్వం లో నిర్మాణం చేసిన భవనం ప్రారంభానికి నోచుకోక ముందే మరమ్మత్తుల పాలయ్యింది. గొడ్డలి పార్టీ నాయకులు అధికారం ఉన్నప్పుడు స్వలాభం కోసం పదవులు అనుభవించారే గాని అభివృద్ధి , ప్రజల గురించి పట్టించుకోలేదు. పనిచేసే మంచి కూటమి ప్రభుత్వాన్ని, నాయకులను ప్రజలు ఆశీర్వదించి అండగా నిలవాలి.



## మట్టి వినాయకుడిని పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుకుందాం..

శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి



**పోలవరం, మీ వార్త సెప్టెంబర్ 12** మట్టి వినాయక విగ్రహాలను పూజించి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి పిలుపునిచ్చారు. వినాయక చవితి సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పర్యావరణానికి హాని కలిగించే రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు బదులుగా మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని సూచించారు. మట్టి విగ్రహాల వినియోగంతో ప్రకృతిని కాపాడటంతో పాటు భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించవచ్చన్నారు. ప్రతి ఒక్కరూ పర్యావరణహిత వినాయక చవితిని జరుపుకోవాలని ఆమె కోరారు.

## భక్తుల తో కిటకిటలాడిన పారి జాతగిరి దేవస్థానం



**జంగారెడ్డిగూడెం, సెప్టెంబర్ 12 ( మీ వార్త ప్రతినిధి )** గోకుల తిరుమల పారి జాతగిరి శ్రీ వెంకటేశ్వర దేవస్థానం శనివారం కావడంతో ఉదయం వేకువపారి జాముున సుప్రభాత సేవా తోమల సేవా ఆరాధన తీర్థప్రసాద గోష్టి అనంతరం భక్తులు లకు శ్రీస్వామివారు విశేషామైన అలంకరణ లో దర్శనం అష్టోత్తరపూజలు నిర్వహించారు.గిరి ప్రదక్షిణ ఉదయం 6-00గం లకు ఆలయ గార్డన్ లో భు వరాహ స్వామి దర్శనం, కంకణ దారణ తో కాలినడకన ఏడు కొండలు గోవిందా నామస్మరణతో అయ్యప్ప స్వామి, భవాని లు జిల్లా నలుమూలల నుండి స్వామివారి దర్శనం నికి పోట్టెత్తేరు భక్తులు ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు ఉచిత ప్రసాదం, అన్నప్రసాదం ఏర్పాట్లు ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ అల్లూరి రామకృష్ణ,కొప్పుల నాగా సురేంద్ర ముప్పిడి భాను మరియు ఆలయ కార్యనిర్వాహ్నధికారి చేసిన్నారు ఆలయ నికి వచ్చిన భక్తులు అన్నప్రాసదా వితరణ శ్రీనివాసపురం చెందిన1, శ్రీ ఏలికే అనిల్ కుమార్, రామలక్ష్మి,2,దార చంద్రశేఖర్, 3,కొడవటి సత్యనారాయణ, పి జయ కృష్ణ అన్నదాతలుగా వ్యవహరించారు.వీరికి శ్రీస్వామివారి శేషా వస్త్రాలు ప్రసాదాలు వేద ఆశీస్సులు తో ఆలయ అర్చకులు నల్లూరి రవికుమార్ ఆచార్యులు అందజేశారు ఈరోజు ఆలయ ఆదాయం పూజా టికెట్ ద్వారా విరాళాలు ద్వారా ప్రసాదము ద్వారా అన్నదానం విరాళము ద్వారా మొత్తం రూ.1,29,900 ఆదాయం వచ్చినట్లు ఈఓ మణికల రాంబాబు తెలిపారు.

## మద్ది ఆంజనేయస్వామి వారి దేవస్థానానికి పోటేత్తిన భక్తులు



**జంగారెడ్డిగూడెం, సెప్టెంబర్ 12 ( మీ వార్త ప్రతినిధి ):** మండల పరిధిలోని గురవాయిగూడెం గ్రామము నందు తెల్ల మద్ది చెట్టు క్రింద స్వయంభువులై వెలిసిన శ్రీ మద్ది ఆంజనేయస్వామి వారి దేవస్థానము నందు శనివారం ఉదయం గం.08.00లకు ఆలయ ముఖ మండపం నందు పంచామృత అభిషేకం ఆలయ అర్చకులు, వేద పండితులు, ఆద్వర్యములో నిర్వహించారు . ఈ కార్యక్రమం నందు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మద్యాహ్నం గం.03.00 ని లవరకు శ్రీ స్వామి వారి ఆలయమునకు వివిధ సేవల రూపేణా రూ.1,90,456/- లు సమకూరినది. మద్యాహ్నం గం.3-00 వరకు విచ్చేసిన సుమారు 2140 మంది భక్తులకు శ్రీ స్వామి వారి నిత్యాన్నదాన సత్రం నందు అన్నదానము జరుపబడినది. ధర్మకర్తల మండలి సాధారణ సమావేశం నిర్వహించారు . సదరు సమావేశం నందు రాబోవు పవిత్రోత్సవములలో మరియు కార్తీకమాస మహోత్సవములలో జరుగు ఏర్పాట్ల గురించి చర్చిచినట్లు ఆలయ ధర్మ కర్తల మండలి అద్యక్షులు శ్రీ రాజాన సత్యనారాయణ మరియు ఆలయ అసిస్టెంట్ కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారిణి ఆర్.వి.చందన తెలిపారు.

## పెంటపాడు మండల ఏపీటీఎఫ్ కన్వీనర్ గా ఎస్వీ జ్యోతి



**పెంటపాడు సెప్టెంబర్ 12 (మీ వార్త ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ పెంటపాడు మండల కన్వీనర్ గా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నెంబర్-2, వల్లూరుపల్లి లో సెకండరీ గ్రేడ్ టీచర్ గా పని చేస్తున్న ఎస్వీ జ్యోతిని నియామకం చేసినట్టు ఏపీటీఎఫ్ పశ్చిమ గోదావరి జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రమణ, హరికృష్ణ ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా రమణ, హరికృష్ణ మీడియాతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (1938) యూనియన్ కు రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపుతో పాటుగా సివిల్ సర్వీసెస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్లో శాశ్వత సభ్యత్వం ఉన్న సంఘమని గుర్తు చేశారు. ఉపాధ్యాయ ఉద్యమాలతో పాటు పలు ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలపై శాసన మండలిలో పోరాడిన మహనీయుడు మార్పు బాలకృష్ణమ్మ అని ఆయన సేవలను గుర్తుచేశారు. బాలకృష్ణమ్మ ఆశయాలు, ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిస్తూ ప్రస్తుత రాష్ట్ర నాయకత్వం వారి ఉద్యమ వారసులుగా ఉపాధ్యాయ సంక్షేమం, విద్యారంగ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని, రాష్ట్ర ఫ్యాప్టో, జేఏసీ లలో చురుకైన పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా పెంటపాడు మండల ఏపీటీఎఫ్ (1938) కన్వీనర్ ఎస్వీ జ్యోతి కి జిల్లా కార్యవర్గ సభ్యులు వీరవల్లి రమేష్, వేమూరి శ్రీవల్లి, టి. ఆనంద్ ప్రసాద్, ఎం.సీతారామయ్య, ఏ ఎన్ వి సుభాషిణి, పి,నాగరాజు, పి రాజేశ్వరరావు, కొల్లాబత్తుల జాన్ మోజెస్, ఎ.అన్నపూర్ణ, కె. గంగరాజు తదితరులు తమ ఉద్యమ అభినందనలు తెలియజేశారు.

# గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థినులకు రక్షణ కరువు

**నెలవారీ కమీషన్ల పైనే సంక్షేమ అధికారుల ధ్యాస**

**ఆదివాసీ విద్యార్థినుల మానప్రాణాలంటే ప్రభుత్వ యంత్రాంగానికి లెక్కలేదు**



Kunja Srinu,
State General Secretary, Adivasi Samkshema Parishad, Chennampeta Village, Yatapaka post and Mandal Polavaram District,AP, pin 533352 Atrocity, Rape
Dated: 12/09/2026
Dear Kunja Srinu,
The Commission has recieved your complaint and it has assigned diary number as 77835/IN/2026 with the following details:-

**Complainant Details**
Name: Kunja Srinu
Mobile: 7995036822 Email: srinukunja55@gmail.com
Address: State General Secretary, Adivasi Samkshema Parishad, Chennampeta Village, Yatapaka post and Mandal Polavaram District,AP, pin 533352
District: Atrocity State: Rape

**Victim Details**
Victim Name: Minor Tribal and BC Students Gender:
Caste: Scheduled Tribe Tribal Name: Koya
No. of Victims: 3
Address: Govt Tribal Welfare Ashram High School for Girls Addateegala Rampachodavaram Division533428
District: East Godavari State: Andhra Pradesh

**Incident Details**
Incident Place: Govt Tribal Welfare Ashram High School for Girls Addateegala Village and Mandal Rampachodavaram Revenue Division Polavaram District Andhra Pradesh State Pin 533428 Incident Date: 11/09/2026
Incident Category: Andhra Pradesh Incident Sub-Category: Rape
Incident State: Andhra Pradesh Incident District:
Is it filed before any Commission: No
Is it filed before any Court: No
Incident Details: Systemic negligence institutional corruption and cover up of minor tribal girls sexual exploitation and pregnancies at Govt Tribal Welfare Ashram High School for Girls Addateegala Polavaram District. Three minor tribal girls found pregnant in a single month inside official custody. Last year a similar POCSO incident occurred in the same school where Headmistress Smt Dooda Santhimathi and officials illegally arranged minor marriage to cover up the crime. Headmistress Smt Dooda Santhimathi and Warden Smt Pallala Vijaya Santhi showed gross negligence and concealed facts. Area Tribal Welfare Officer ATWO Krishna Mohan failed in audits and collects kickbacks. Deputy Director DD Rampachodavaram Rukmangadaiah issued insensitive statements blaming victims families during holidays to shield management. Local police and administration failed to enforce POCSO Act and Section 4 of SC-ST Atrocities Act for willful neglect of duties by public servants.
Incident Details File Uploaded suceesfully ( NCST3.pdf )



**చింతూరు,సెప్టెంబర్ 12 మీ వార్త ప్రతినిధి :** పోలవరం ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన సంక్షేమ శాఖ అధికారుల బాధ్యతారాహిత్యం, పర్యవేక్షణ లోపం ఏ స్థాయిలో ఉన్నాయో చెప్పడానికి అడ్డతీగల గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో మైనర్ బాలికలు గర్భం దాల్చిన దారుణ ఘటనే ప్రత్యక్ష నిదర్శనమని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ సంరక్షణలో ఉండాల్సిన ఆశ్రమ పాఠశాలలు అధికారుల నిర్లక్ష్యం వల్ల అభాగ్య బాలికల జీవితాలను నాశనం చేసే కేంద్రాలుగా మారాయని ఆయన ధ్వజమెత్తారు.
గత నేరాలను కప్పిపుచ్చడం వల్లే పునరావృత్తం గతంలోనూ ఇదే అడ్డతీగల ఆశ్రమ పాఠశాలలో ఒక మైనర్ విద్యార్థిని గర్భం దాల్చినప్పుడు,నాటి ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కేసు బయటకు రాకుండా కుట్ర పన్నారని శ్రీను ఆరోపించారు. పోలీస్ స్టేషన్లు,కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుందని బాధిత కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురిచేసి, హెచ్ఎమ్ సొంత బలాన్ని ఉపయోగించి ఆ మైనర్ బాలికకు అక్రమంగా పెళ్లి చేసి కేసును మూసివేశారన్నారు.ఆనాడే ఆదివాసీ సంక్షేమ పరిషత్ బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని పోరాటం చేసినప్పటికీ,జిల్లా కలెక్టర్ మరియు ఐటీడీఏ యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే నేడు మళ్లీ ముగ్గురు మైనర్ బాలికల జీవితాలు బలికావాల్సి వచ్చిందని మండిపడ్డారు.

అధికారులపై ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలి

విద్యార్థినులకు మంచిచెడులు చెప్పి, అవగాహన సదస్సులు నిర్వహించాల్సిన పాఠశాల యాజమాన్యం తీవ్ర వైఫల్యం చెందిందని విమర్శించారు.కేవలం నెలవారీ కమీషన్లు, మామూళ్లపై ఉన్న శ్రద్ధ అధికారులకు విద్యార్థినుల భద్రతపై లేకపోవడం దారుణమన్నారు. పాఠశాలలో ఈ దారుణాలు జరగడానికి డిప్యూటీ డైరెక్టర్,అడ్డతీగల ఏటీడబ్ల్యూఓ ల పర్యవేక్షణ లోపమే కారణమని,వారి అధికార దుర్వినియోగం వల్ల జరిగిన ఈ నష్టానికి వారే పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. బాధ్యులైన ప్రధానోపాధ్యాయురాలు వార్డెన్ ను తక్షణమే విధుల నుండి తొలగించడమే కాకుండా,పర్యవేక్షణలో విఫలమైన డిడి, ఏటీడబ్ల్యూఓలపై ఎస్సీ/ఎస్టీ (అట్రాసిటీ నిరోధక) చట్టం సెక్షన్ 4 కింద కేసులు నమోదు చేయాలని స్పష్టం చేశారు. జాతీయ ఎస్టీ కమిషన్ ఆశ్రయించిన ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఈ దారుణాలపై స్థానిక యంత్రాంగంపై నమ్మకం లేకపోవడంతో,జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ (ఎన్సీఎస్టీ)కు అధికారికంగా ఫిర్యాదు చేశామని (డైరీ నెంబర్:77835/ఐ ఎన్ /2026),నిందితులతో పాటు బాధ్యులైన అధికారులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకునేలా రాష్ట్ర మరియు జిల్లా ఉన్నతాధికారులను ఆదేశించాలని కమిషన్ను కోరినట్లు కుంజ శ్రీను తెలిపారు.ఇకనైనా గిరిజన సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ఆశ్రమ పాఠశాలల్లో బాలికలకు రక్షణ కల్పించకపోతే ఏజెన్సీవ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# నాలుగవ రోజు పదివేలు మట్టి వినాయకుని ప్రతిమలు, పూజ పుస్తకాలు భక్తులకు పంపిణీ చేసిన జనసేన వీర మహిళ, ప్రముఖ న్యాయవాది, పిప్పళ్ళ సుప్రజ

**నరసాపురం : సెప్టెంబర్ 12 మీ వార్తా జిల్లా ప్రతినిధి.** రాబోయే వినాయక చవితి సందర్భంగా నరసాపురం నియోజకవర్గం పలు గ్రామాల్లో నరసాపురం పట్టణానికి చెందిన జనసేన వీర మహిళ, ప్రముఖ న్యాయవాది, సమాజ సేవకురాలు, పిప్పళ్ళ సుప్రజ తన భర్త సురేష్ బాబు తో కలిసి శనివారం గ్రామంలో భక్తులకు మట్టి వినాయకుడు ప్రతిమలు మరియు పూజా పుస్తకాలు అందజేశారు ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలు నుండి కాలుష్యం నియంతరణ చేపట్టే తరుణంలో మట్టి వినాయకుడిని ప్రతిమలు మరియు పూజా పుస్తకాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు ఈ సంవత్సరం సుమారుగా పదివేల మట్టి వినాయకుని ప్రతిమలు, పదివేల పూజ పుస్తకాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు అలాగే గ్రామాల్లో మట్టి వినాయకుని ప్రతిమలు పూజా పుస్తకాలు పంపిణీ చేయడంలో భక్తుల్లో ఆనందం హర్ష రేఖలు ఆనందభాష్పాలు హర్ష రేఖలు వెలువత్తయని అన్నారు గ్రామాల్లో ధనిక పేద అనే తేడా లేకుండా ప్రతి ఇంట్లో విగ్నేశ్వరుడి పూజా కార్యక్రమం నిర్వహించాలని అన్నారు గత కొన్ని సంవత్సరాల నుండి పేద ప్రజలకు నెలలో ఒకరోజు అన్నదానం, వస్త్ర దానం, అనారోగ్యంగా ఉన్నవారికి నగదు సహాయం చేయడం జరిగిందన్నారు అలాగే నియోజకవర్గంలో ఎంతోమంది పేదవారు అనారోగ్యంతో ఎంతో మంది రోగులు ఉన్నారని ప్రతి ఒక్కరూ సేవా దృక్పథంతో పనిచేసి వారికి తగినంత సహాయ సహకారాలు అందిస్తే ఆ ఇల్లు ఎంత సంతోషంగా ఉంటే అంత సేవ చేసిన వారికి దేవుడు ఎంతో మేలు చేస్తాడని అన్నారు అలాగే ప్రతి ఒక్కరూ ముందుకొచ్చి ముందుకొచ్చి తన వంతు సహాయ సహకారాలు పేద ప్రజలకు అనారోగ్యాలకు గురైన వారికి సేవలు అందించాలని సమాజ సేవకురాలు పిప్పళ్ళ సుప్రజ కోరారు ఆమె సేవలను గుర్తించి సేవా సంఘం నాయకులు, ప్రముఖ న్యాయవాదులు, వివిధ రాజకీయ నాయకులు, నియోజకవర్గ ప్రజలు ప్రముఖ మేధావులు, ఆమెకు కృతజ్ఞతలు తెలుపుతూ ఆనందం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పశ్చిమగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు శీరిగినీడి రాజ్యలక్ష్మి, పిప్పళ్ళ రేషిక, శాంభవి, అంబిక , సోషల్ వర్కర్స్, పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలి “”హోం మంత్రి అనిత””







**నక్కపల్లి, సెప్టెంబర్ 12 :మీ వార్త ప్రతినిధి :** స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అందించిన అనేకమైన సంక్షేమ కార్యక్రమాలు దృష్టిలో ఉంచుకొని వందకు వంద శాతం విజయాన్ని సాధించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత పిలుపునిచ్చారు. శనివారం నక్కపల్లి మండలంలోని తన నివాసం వద్ద టీడీపీ సమన్వయ కమిటీ, క్లస్టర్, యూనిట్ సభ్యులతో హోం మంత్రి సమావేశమయ్యారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పార్టీ శ్రేణులతో మంత్రి అనిత వివిధ అంశాలపై చర్చించి, ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై దిశానిర్దేశం చేశారు. ప్రతి నాయకుడు, కార్యకర్త గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. నాయకులందరూ పరస్పర సమన్వయంతో ముందుకు సాగాలని, ప్రజలకు మరింత చేరువ కావాలని తెలిపారు. ఇంటింటికి టీడీపీ కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా నిర్వహించాలని మంత్రి సూచించారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను కలవాలని, వారి సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ప్రజలతో మమేకమై పార్టీకి మరింత బలం చేకూర్చాలని పిలుపునిచ్చారు.
పాయకరావుపేట నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని రంగాల్లో అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చామని అనిత తెలిపారు.
నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని పేర్కొన్నారు.నేను, నా కుటుంబం పాయకరావుపేట నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటామని అన్నారు.ఈ సందర్భంగా నియోజకవర్గ సీనియర్ నాయకులు తమ అనుభవాలను తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు, పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, మార్కెట్ చైర్మన్ దేవర సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు ,అమల కంటి అబద్ధం, పిఎసిఎస్ అధ్యక్షులు గుర్రం రామకృష్ణ, కొప్పిశెట్టి బుజ్జి ,వెలగ శ్రీనివాసరావు, పార్టీ జిల్లా నాయకులు కుర్రం దాసు నూకరాజు, పెద్దిరెడ్డి చిట్టిబాబు, ఏళ్ల వరహాలు, విలియం కేరి, మద్దూరి నారాయణరావు, అయినంపూడి అప్పలరాజు, వైబోయిన వెంకటరమణ, తదితరులు ఉన్నారు.

# భవన నిర్మాణంలో ప్రమాదవశాత్తు కార్మికుడి మృతి

**హాసన్‌పర్తి :** హాసన్‌పర్తి పరిధిలోని ఎస్సార్ విశ్వవిద్యాలయ భవన నిర్మాణ పనుల్లో ప్రమాదం చోటుచేసుకుంది. ఇనుపరాడ్డు తలకు గుచ్చుకోవడంతో జార్ఖండ్‌కు చెందిన కార్మికుడు పప్పు కుమార్ (31) చికిత్స పొందుతూ మృతిచెందినట్లు హాసన్‌పర్తి పోలీసు ఇన్‌స్పెక్టర్ ఎ. మహేందర్ తెలిపారు.జార్ఖండ్ రాష్ట్రం లాతేహార్ జిల్లా మురుపు ప్రాంతం బాలుగాడి గ్రామానికి చెందిన పప్పు కుమార్ తన సోదరుడు గుడ్డు భుయ్యా (38), తోటి మేస్త్రీ ప్రదీప్‌తో కలిసి ఉపాధి కోసం వరంగల్‌కు వచ్చాడు. ఎస్సార్ విశ్వవిద్యాలయ భవన నిర్మాణంలో ఇనుపరాడ్లను వంచే పనులు చేస్తున్నాడు. ఈ నెల 9న ఉదయం 7.30 గంటల సమయంలో భవనంలోని నాలుగో అంతస్తు నుంచి కిందకు, కింది నుంచి పైకి ఇనుపరాడ్లను తరలిస్తుండగా ఓ రాడ్ ప్రమాదవశాత్తు నాలుగో అంతస్తు నుంచి కిందపడి పప్పు కుమార్ తలకు బలంగా గుచ్చుకుంది. తీవ్రంగా గాయపడిన అతడిని వెంటనే అంబులెన్సులో వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. అక్కడ

# భాష్యం స్కూల్లో ఘనంగా గ్రాండ్ పేరెంట్స్ డే వేడుకలు.





**పాయకరావుపేట, మీ వార్తా ప్రతినిధి,సెప్టెంబరు 12 :** పట్టణంలోని భాష్యం ఇగ్లీష్ మీడియం స్కూల్లో శనివారం గ్రాండ్ పేరెంట్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తాతయ్యలు, నానమ్మలు, అమ్మమ్మలు ఉత్సాహంగా పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. విద్యార్థులు తమ తాతయ్యలు, నానమ్మలు, అమ్మమ్మల పట్ల తమకున్న ప్రేమను చాటుతూ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు పాటలు, నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. పలు వినోదాత్మక ఆటలు, కార్యక్రమాల్లో గ్రాండ్ పేరెంట్స్ కూడా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కుమార్, హెచ్ఎం లక్ష్మి మాట్లాడుతూ... గ్రాండ్ పేరెంట్స్ మన కుటుంబానికి వేర్లు వంటివారనీ, వారి అనుభవం మనకు మార్గదర్శకమని, వారి ఆశీర్వాదం మనకు బలమనీ వారి ప్రేమ, సేవలు, విలువలను గౌరవించేందుకు గ్రాండ్ పేరెంట్స్ డే ఎంతో ప్రత్యేకమైనదనీ తెలిపారు. గ్రాండ్ పేరెంట్స్‌ను సత్కరించి, వారి ఆశీర్వాదాలను విద్యార్థులు పొందారు. ఈ సందర్భంగా ఈస్ట్-1 , ఈస్ట్-4 జోనల్ ఇంచార్జి లు వి గోవిందరాజు, పి వేణు విద్యార్థులు, గ్రాండ్ పేరెంట్స్ కు శుభాకాంక్షలు తెలిపారు.

# మట్టి గణనాథుడి ప్రతిమలు వితరణ .

**వాసవి సేవాదళ్ అధ్యక్షులు కక్కిరాల ఉపేంద్ర..**



**జీలుగుమిల్లి, (మీ వార్త ప్రతినిధి)** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని జీలుగుమిల్లి, వేల్లేరుపాడు మండలాల్లో మూడు వేలు మట్టి గణనాథుడి ప్రతిమలు ఉచితంగా అందించినట్లు వాసవి సేవాదళ్ జిల్లా అధ్యక్షులు కక్కిరాల ఉపేంద్ర పేర్కొన్నారు. పర్యావరణన్నీ కాపాడాలని ఉద్దేశంతో మట్టి ప్రతిమలను అందించి ప్రజల్లో అవగాహన కనిపిస్తున్నట్లు పేర్కొన్నారు. వాసవి సేవాదళ్ ఆధ్వర్యంలో జీలుగుమిల్లిలో మట్టి గణపతి ప్రతిమల పంపిణీ చేశారు. పర్యావరణానికి హాని కలిగించే రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాలకు బదులుగా సహజసిద్ధమైన మట్టితో తయారు చేసిన గణపతి ప్రతిమలను ఉపయోగించాలని ప్రజలకు సూచించారు. మట్టి విగ్రహాలను పూజించడం ద్వారా వినాయక చవితి సంప్రదాయాన్ని కొనసాగించడంతో పాటు పర్యావరణాన్ని పరిరక్షించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి బీసీ సెల్ మండల అధ్యక్షులు తోట బాలు తదితరులు పాల్గొన్నారు..

# ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1986-87 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**పోలవరం మీ వార్త సెప్టెంబర్ 12** పోలవరం మండలం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1986-87 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాల ఆవరణలో శనివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి ఆనందోత్సాహంగా గడిపారు. చదువుకునే సమయంలో మధుర క్షణాలను గుర్తు చేసుకున్నారు.అప్పట్లో తమకు విద్యా బుద్ధులు నేర్పిన గురువులు ఆనందరావు, మధుసూదన్, సత్యనారాయణ మూర్తి, ఆచార్యులు, హిందీ పండిట్, కామేశ్వరి టీచర్లను ఆహ్వానించి ఘనంగా సత్కరించి గురుభక్తిని చాటుకున్నారు. సుమారు 40 సంవత్సరాల తర్వాత తమతో కలిసిన చదువుకున్న స్నేహితులను, తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని పూర్వ విద్యార్థులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. దాదాపు 16 సంవత్సరాల వయసులో పదో తరగతి పూర్తి చేసుకున్నామని 40 సంవత్సరాల తర్వాత ప్రస్తుతం సుమారు 56 సంవత్సరాలు వయసులో చదువుకున్న పాఠశాలలో కలుసుకోవడం, తమకు విద్యాబుద్ధులు నేర్పించిన గురువులను కలుసుకోవడం వారిని సన్మానించుకోవడం, పాఠశాలలో గడిపిన నాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకోవడం ఆనందంగా ఉండటమే కాకుండా ఇది తమ అదృష్టంగా భావిస్తున్నామని పూర్వపు విద్యార్థులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ వివిఎస్ మూర్తి, త్రి విష్ణుమూర్తి, కృష్ణ వడయార్, మహమ్మద్ వలి, కరి బండి కృష్ణ, వజీర్, నాగబాబు, నంబూరు శ్రీనివాస్ గుప్త అప్పారావు, పాసాల రవి, దొంతల పోసి వర్మ, కొత్తగుండు సూరిబాబు తదితరులు తెలిపారు.

# మట్టి గణనాథుడి ప్రతిమలు వితరణ .

**వాసవి సేవాదళ్ అధ్యక్షులు కక్కిరాల ఉపేంద్ర..**



**జీలుగుమిల్లి, (మీ వార్త ప్రతినిధి)** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని జీలుగుమిల్లి, వేల్లేరుపాడు మండలాల్లో మూడు వేలు మట్టి గణనాథుడి ప్రతిమలు ఉచితంగా అందించినట్లు వాసవి సేవాదళ్ జిల్లా అధ్యక్షులు కక్కిరాల ఉపేంద్ర తెలిపారు. పర్యావరణన్నీ కాపాడాలని ఉద్దేశంతో మట్టి ప్రతిమలను అందించి ప్రజల్లో అవగాహన కనిపిస్తున్నట్లు పేర్కొన్నారు. వాసవి సేవాదళ్ ఆధ్వర్యంలో జీలుగుమిల్లిలో మట్టి గణపతి ప్రతిమల ను పంపిణీ చేశారు. పర్యావరణానికి హాని కలిగించే రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాలకు బదులుగా సహజసిద్ధమైన మట్టితో తయారు చేసిన గణపతి ప్రతిమలను ఉపయోగించాలని ప్రజలకు సూచించారు. మట్టి విగ్రహాలను పూజించడం ద్వారా వినాయక చవితి సంప్రదాయాన్ని కొనసాగించడంతో పాటు పర్యావరణాన్ని పరిరక్షించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి బీసీ సెల్ మండల అధ్యక్షులు తోట బాలు తదితరులు పాల్గొన్నారు..

## అన్నారుగూడెం కేతినేని థియేటర్ రోడ్డులో పిచ్చి మొక్కలు తొలగింపు..





**తల్లాడ మీ వార్త ప్రతినిధి. 12.9.2026**
తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో అన్నారుగూడెం నుండి తల్లాడకు వెళ్లే కేతినేని థియేటర్ రోడ్డులో ఉన్న పిచ్చి మొక్కలను శనివారం పంచాయతీ సిబ్బంది తొలగించారు. ఆ రోడ్డు చుట్టూ వేసిన మొక్కలకు చుట్టుపక్కల విపరీతంగా పిచ్చి మొక్కలు పెరగటంతో వాటిని సిబ్బంది ద్వారా శుభ్రం చేయించారు. వాటిని గ్రామ సర్పంచ్ గొడ్ల ప్రభాకర్, ఉపసర్పంచ్ వెంకటేశ్వర్లు(కెవి), మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు దగ్గరుండి పర్యవేక్షించారు. వర్షాకాలం నేపథ్యంలో పిచ్చి మొక్కలు విపరీతంగా పెరిగి చెట్లకు అడ్డు ఉండటంతో వాటిని శుభ్రం చేయించారు. దీంతో ఆ ప్రాంతంలో చెత్త చెదారం పిచ్చి మొక్కలు లేకుండా చెట్లు వేపుగా పెరిగి మంచిగా కనిపిస్తోంది. ఈ కార్యక్రమంలో నాయకులు పులి వెంకట నరసయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ హుస్సేన్, గుమస్తా రమేష్ తదితరులు ఉన్నారు.

## ముంబై జాతీయ సదస్సుకు హాజరైన ఏపీ కార్మిక బోర్డు చైర్మన్ వలవల బాబ్జి



**ముంబై/పెంటపాడు సెప్టెంబర్ 12 (మీ వార్త ప్రతినిధి)** ముంబైలోని తాజ్ మహల్ ప్యాలెస్ వేదికగా కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో భవన మరియు ఇతర నిర్మాణ కార్మికులపై జాతీయ సదస్సు శుక్రవారం రాత్రి ప్రతిష్టాత్మకంగా జరిగింది. ఈ జాతీయ సమావేశానికి కేంద్ర కార్మిక శాఖ మంత్రి ముఖ్య అతిథిగా వ్యవహరించగా, దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల కార్మిక శాఖ మంత్రులు, రాష్ట్ర భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డుల చైర్మన్లు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ తరఫున తాడేపల్లిగూడెం నియోజకవర్గ తెలుగుదేశం ఇన్చార్జి, ఆంధ్రప్రదేశ్ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల మల్లికార్జునరావు (బాబ్జి) పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా బోర్డు చైర్మన్ బాబ్జి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం కార్మికుల సంక్షేమానికి మొదటి ప్రాధాన్యత ఇస్తోందని, కార్మికుల హక్కుల రక్షణకు, వారి కుటుంబాల భద్రతకు తమ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తున్నామని స్పష్టం చేశారు.

## మంగినపూడి సాగర తీరంలో 63 అడుగుల మహాగణపతి



**మచిలీపట్నం సెప్టెంబర్ 12(మీ వార్త ప్రతినిధి)** కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో ఘనంగా సాగర తీర మహాగణపతి ఉత్సవాలుమచిలీపట్నం: మంగినపూడి సాగర తీరంలో నిర్వహిస్తున్న సాగర తీర మహాగణపతి ఉత్సవాలకు మచిలీపట్నం సర్వాంగ సుందరంగా ముస్తాబవుతోంది. దేశ చరిత్రలోనే ప్రత్యేకంగా నిలిచే విధంగా సముద్ర తీరంలో వినాయక ఉత్సవాలను నిర్వహించేందుకు భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి.
తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, ఆంధ్రప్రదేశ్ మంత్రి వర్యులు శ్రీ కొల్లు రవీంద్ర గారి ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ మహాగణపతి ఉత్సవాల్లో 63 అడుగుల భారీ గణపతి విగ్రహం భక్తులకు కనువిందు చేయనుంది. సాగర తీరంలో ఇంత భారీ స్థాయిలో మహాగణపతి ఉత్సవాలు నిర్వహించడం మచిలీపట్నం నగరానికి ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. ఉత్సవాల ఏర్పాట్లను కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ గోపు సత్యనారాయణ గారు దగ్గరుండి పర్యవేక్షించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని నిర్వాహకులకు సూచించారు. ఈ సందర్భంగా 63 అడుగుల మహాగణపతి స్వామివారిని దర్శించుకుని, సాగర తీరంలో జరుగుతున్న ఈ అద్భుతమైన గణపతి ఉత్సవాలను ప్రతి ఒక్క భక్తుడు కుటుంబ సమేతంగా విచ్చేసి తనివితీరా ఆస్వాదించాలని గోపు సత్యనారాయణ గారు ఆహ్వానం పలికారు.
మచిలీపట్నం ఆధ్యాత్మిక, సాంస్కృతిక వైభవాన్ని చాటిచెప్పేలా ఈ మహాగణపతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొల్లు రంగ, పామర్తి లక్ష్మణ్, బడే రమణ, గుమ్మడి అశ్విని తదితరులు పాల్గొన్నారు.

## 12 గంటలు ఉత్త 'కోతలే'

**మహబూబ్‌నగర్:** ఎల్‌నినో, వర్షాభావంతో రాష్ట్రంలో ఈ వానాకాలం సీజన్‌లో పంటలు సాగు చేసిన రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా తయారైంది. వరుణుడు కరుణించకపోతాడా అనే ఆశతో వర్షాధారంగా సాగు చేసిన పంటలు ఇప్పటికే చేతికందకుండా పోయాయి. బోర్లు, బావుల కింద వేసినవి సైతం ఎండుముఖం పడుతుండటంతో రైతాంగం కన్నీరుమున్నీరవుతోంది. వ్యవసాయానికి త్రీఫేస్ కరెంట్ సరఫరాలో అప్రకటిత కోతలు అమలు చేస్తుండడమే ఇందుకు కారణం. నీళ్లున్నా, విద్యుత్ కోతలతో తడులందించలేని దుస్థితిలో పలు ప్రాంతాల్లో రైతులు

## కేశవరెడ్డికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య..





**తల్లాడ మీ వార్త ప్రతినిధి** 12.9.2026 తల్లాడ మండలంలోని గొల్లగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు దుండేటి కేశవరెడ్డి ఇటీవల మృతి చెందారు. శనివారం ఆయన దశదినకర్మ గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య హాజరై ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు రెడ్డెం వీర మోహన్ రెడ్డి, పాలెపు రామారావు, ప్రధాన కార్యదర్శి దుగ్గిదేవర వెంకటలాల్, పట్టణ అధ్యక్షులు గరిడేపల్లి వెంకటేశ్వర్లు (జివిఆర్), నాయకులు కోడూరు వీర కృష్ణ, కోడూరు నాగేశ్వరరావు, దగ్గుల రాజశేఖర్ రెడ్డి, దగ్గుల శ్రీనివాస్ రెడ్డి, శీలాం శ్రీనివాసరెడ్డి, కాంపాటి శశికుమార్, సంగసాని శ్రీనివాసరావు, వజ్రాల నర్సిరెడ్డి, రామిరెడ్డి, వెంకట్, తదితరులు ఉన్నారు.

## దశదిన కార్యక్రమానికి హాజరైన కాపా సుధాకర్



**తల్లాడ మీ వార్త ప్రతినిధి. 12.9.2026**
తల్లాడ మండలం గొల్లగూడెం గ్రామంలో కి శే దుండేటి కేశవరెడ్డి (పెద్దబాబు) దశదిన కార్యక్రమానికి వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాపా. సుధాకర్ హాజరై కేశవరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ విభాగం వైస్ చైర్మన్ నారపోగు వెంకటేశ్వర్లు,కాపా మహేష్,విలాసాగరం వెంకట్రావు, శ్రీనివాసరావు, గుండ్ల వెంకటేశ్వర్లు, రాజశేఖర్, జమాల్ తదితరులు పాల్గొనడం జరిగింది.బి

## స్వామివారి దర్శనం ఆధ్యాత్మిక శాంతిని కలిగించింది.



**ద్వారకాతిరుమల/పెంటపాడు సెప్టెంబర్ 12 (మీ వార్త ప్రతినిధి)** ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామివారిని దర్శించుకోవడం ఆధ్యాత్మిక చింతనతో, మనశ్శాంతిని కలిగించిందని బీసీ సంఘం నాయకులు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ పద్మశాలి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు, మహాలక్ష్మి తుషార్ కాజు ఇండస్ట్రీస్ ఫౌండర్ మరియు చైర్మన్ బండారు బెనర్జీ బాబు, తాడేపల్లిగూడెం వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్ కాజులూరి దుర్గా మల్లేశ్వరరావు, తాడేపల్లిగూడెం విశాల సహకార పరపతి సంఘం డైరెక్టర్ కేశవభట్ల విజయ్, తాడేపల్లిగూడెం జనసేన పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ బైనపాలెపు ముఖేష్ లు శనివారం ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల దేవస్థానంలో వేంచేసియున్న కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులను పొందారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని స్వామివారికి విన్నవించుకున్నట్లు వారు తెలిపారు. స్వామివారి దర్శనానికి ముందు ఆలయ ప్రాంగణమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొందన్నారు. స్వామివారి దర్శన భాగ్యం ఎంతో ఆధ్యాత్మిక ఆనందంతోపాటు, మనశ్శాంతిని కలిగించిందని వారు పేర్కొన్నారు.

## ఎల్ ఎన్ డి పేట ఎరువుల విక్రయ కేంద్రం రైతుల ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం




పోలవరం మీ వార్త సెప్టెంబర్ 12 పోలవరం మండలం ఎల్లండిపేట గ్రామ రైతులకు ఎరువుల విషయంలో ఎదురవుతున్న ఇబ్బందులకు పరిష్కారం లభించింది. గతంలో సమీపంలోని దొండపూడి గ్రామంలో రైతులు ఎరువులు కొనుగోలు చేసేవారు. ఖరీఫ్--2026 సీజన్‌లో పోలవరం మండలంలోని సొసైటీల ద్వారా ఎరువుల సరఫరా జరుగుతున్నప్పటికీ, అవి ఎల్లండిపేటకు దూరంగా ఉండటంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దొండపూడి సొసైటీకి సాంకేతిక సమస్య కారణంగా ట్యాగింగ్ కాకపోవడంతో ఈ సమస్య తలెత్తింది. ఈ విషయాన్ని జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.కె. హబీబ్ భాష దృష్టికి తీసుకెళ్లగా, తక్షణ పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. ఎల్లండిపేట గ్రామం గూటాల సొసైటీ పరిధిలో ఉన్నందున అక్కడే ఎరువుల విక్రయ బ్రాంచ్‌ను ప్రారంభించారు. దీంతో ఎల్లండిపేట రైతులు తమకు అవసరమైన ఎరువులను గ్రామంలోని బ్రాంచ్‌లోనే పొందే అవకాశం కలిగింది. ఇకపై ఎరువుల కోసం పక్క గ్రామాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా పోయిందని రైతులు హర్షం వ్యక్తం చేశారు. రైతుల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిన వ్యవసాయశాఖ అధికారులకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు పి.జి. బుజ్జిబాబు, మండల వ్యవసాయ అధికారి కె. రాంబాబు, నాయకులు ఇల్లా సత్యనారాయణ, గుబ్బ రాంబాబు, రైతులు రాంబాబు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## తెగుళ్ల నివారణకు ఇండో ఫిల్ వారి సోఫ్రాన్ అద్భుత శిలీంధ్ర నాశిని



**తాడేపల్లిగూడెం సెప్టెంబర్ 12 (మీ వార్త ప్రతినిధి)**
ఎండోఫిల్ ఇండస్ట్రీ సిలింధ్ర నాశిని సోఫాన్ను శనివారం తాడేపల్లిగూడెంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సోఫాన్ పనితీరును ఎండోఫిల్ జెడ్ జి ఎం శ్రీకాంత్ డిస్ట్రిబ్యూటర్లకు వివరించారు. ఈ సందర్భంగా సోఫాన్ వరిలో వచ్చే గింజ మసకబారటం, మానుకొండ తెగులు తదితర తెగుళ్ల నుంచి వరి పంటను కాపాడి అధిక దిగుబడి వచ్చేందుకు అవకాశం ఉంటుందని జెడ్ జీఎం శ్రీకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన సదస్సులో ఫింగిసైడ్ పోర్టుపోలియో హెడ్ నాగేంద్ర, న్యూ ప్రోడక్ట్ రీసెర్చ్ మేనేజర్ శరత్బాబు, గోదావరి రీజియన్ ఆర్ఎస్ఎం కేవి శేషారెడ్డి, గోదావరి రీజియన్ ఆర్డీజీఎం వెంకట సాయి, టెరిటరి మేనేజర్లు, డిస్ట్రీబ్యూటర్లు, డీలర్లు పాల్గొన్నారు.

## మట్టి వినాయకులను పంపిణీ చేసిన "హోం మంత్రి అనిత"





**నక్కపల్లి, సెప్టెంబర్ 12 : ( మీ వార్త ప్రతినిధి ) :** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణలో భాగంగా రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత మట్టి వినాయకులను పంపిణీ చేశారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లిలోని తన నివాసం వద్ద విధుల్లో ఉన్న పోలీసు సిబ్బందికి ఆమె స్వయంగా మట్టి వినాయకులను అందజేశారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బందికి హోం మంత్రి అనిత వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. రసాయనాలతో తయారు చేసిన విగ్రహాలకు బదులుగా మట్టి వినాయకులను ప్రతిష్ఠించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆమె కోరారు. ప్రకృతికి ఎలాంటి హాని కలగకుండా పర్యావరణహిత పద్ధతుల్లో వినాయక చవితి వేడుకలను నిర్వహించాలని హోం మంత్రి అనిత సూచించారు. భక్తిశ్రద్ధలతో పండుగను జరుపుకుంటూనే పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె పిలుపునిచ్చారు.

# కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం పై ఫేక్ ప్రచారం చేసి, కులం ముసుగులో దాక్కుంటాం అంటే కర్రు కాల్చి వాత పెడతాం..

పిన్నెంటి రత్తయ్య

**కృత్తివెన్ను సెప్టెంబర్ 12(మీ వార్త ప్రతినిధి)** అధికారంలో ఉన్న అయిదేళ్ల ప్రజల సొమ్ము కోట్లాది రూపాయలు తాడేపల్లి కొంపలో ఎగ్ పఫ్ ల రూపంలో తీనేసి, తాడేపల్లి కొంపలో ఎలుకలు తరిమెయ్యడానికి అంటూ కోట్లాది రూపాయలు బిల్లులు పెట్టుకుని, అధికారంలో ఉండగా తన మంత్రులతో తమ శాఖల గురించి ఒక్క ప్రెస్ మీట్ పెట్టకుండా అన్నింటికీ సకల శాఖ మంత్రి బీజ్జల తో మాట్లాడించి, భవ్యంధ్ర కోసం మూడు పంటలు పండే తమ బంగారు భూములు యిచ్చిన రాజధాని రైతులకూ గద్దె నెక్కిన దగ్గరి నుండి 5 ఏళ్ళపాటు కళ్ల వెంబడి రక్తం ధారలుగా కార్చేలా చేసి రాజధాని రైతుల ఉసురు, తల్లి, చెల్లెళ్ళ ఉసురు పోసుకుని 151 సీట్ల నుండి 11 సీట్లకు పడిపోయి సొంత నియోజకవర్గంలో కూడా గంట ఉండలేక బెంగుళూరు పారిపోయిన 11 రెడ్డి మాటలు విని, బీజ్జల రాసిచ్చే స్క్రిప్ట్ వాట్సాప్, పేస్ బుక్, ఇంస్ట్రా గ్రూపుల్లో పెట్టి శునకానందం పొందుతూ, గొడ్డలి పార్టీ పెటియం సొమ్ముతో జల్సా చేస్తూ, తేడా వస్తే కులం ముసుగులో దాక్కుందాం అనుకుంటున్నా పెటియం కుక్కలకు కర్రు కాల్చి వాత పెట్టడం ఖాయమని, యిది నయా జమానా అని పేటియం కుక్కలను ఇళ్లకు వెళ్లి మరి పందుల్ని కుళ్ళ బోడిచినట్టు కుళ్ళ బోడిచి , జైల్లో చిప్పకూడు తినిపిస్తామని, ఒక్కొక్కడికి గన్నవరం వంశీ గాడి మాదిరి ఒక్క సారిగా నల్ల బొచ్చు, తెల్ల బొచ్చు అవుతుంది అని కృత్తివెన్ను మండల టీడీపీ సీనియర్ నాయకులు పిన్నెంటి రత్తయ్య అన్నారు. 5 ఏళ్ళు అధికారంలో ఉండగా ఒక్కటి అంటే ఒక్క టీచర్ పోస్ట్ భర్తీ చెయ్యని గొడ్డలి పార్టీ, చదువులు చెప్పే గురువులను మాత్రం తమ వైన్ షాపుల ముందు కాపాలా పెట్టింది అని దీనిని అత్మాభిమానం కలిగిన ప్రతి ఉపాధ్యాయులు గుర్తు పెట్టుకున్నారు అని, యిప్పుడు కూటమి ప్రభుత్వం మెగా డి ఎస్ స్సి ద్వారా 16000 పై చిలుకు పోస్టులు విద్యా శాఖలో భర్తీ చేస్తే 10 క్లాస్ పేపర్స్ లీక్ చేసిన ఫస్టు క్లాస్ స్టూడెంట్ కోడి కత్తి రెడ్డి ప్రెస్ మీట్ లు పెట్టి మెగా డి ఎస్ స్సి లో అవినీతి అక్రమాలు జరిగాయాని దొంగ డ్రామాలు చేస్తుంటే వాటిని ఈ గొడ్డలి పార్టీ నాయకులు, పేటియం కూలీలు సోషల్ మీడియా పోస్టులు పెట్టి శునకానందం పొందుతున్నారని, భారతదేశ రాజ్యాంగ నిర్మాత, అందరికి ఆదర్శప్రాయులు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అట్టడుగు వర్గాల వారికీ అన్ని ప్రయోజనాలు అందాలని ఎంతో గొప్ప సంకల్పంతో తెచ్చిన రిజర్వేషన్ లు అడ్డు పెట్టుకుని కులాల ముసుగులో కొంతమంది గొడ్డలి పార్టీ సైకోలు, గంజాయి బ్యాచ్, పెటియం బ్యాచ్ కూటమి ప్రభుత్వం పై యిష్టం వచ్చినట్టు ఫక్ ప్రచారం అనే బురదను సోషల్ మీడియా వేదికగా వేస్తున్నారు అని వాళ్ళు అందరు తెలుసుకోవాల్సింది 11 రెడ్డి ని నమ్ముకుని ఎంతోమంది ఐఏఎస్, ఐ పి ఎస్ అధికారులే ఊచలు లెక్కపెట్టి, జైలు కుడు తిన్నారని, ఎదవ 5 రూపాయలు పెటియం ముష్టి కోసం పిచ్చి పిచ్చి పోస్టులు పెడితే మీకు కూడా వాళ్లకు పట్టిన గతి పడుతుంది అని, నేరస్తులకు, కులం, మతం, ప్రాంతం న్యాయ వ్యవస్థ చూడదు అని చేసిన తప్పులకు శిక్ష కచ్చితంగా ఉంటుంది అని, తన కోసం 3500 కిలోమీటర్లు పాదయాత్ర చేసిన చెల్లెలు నే అవసరం తీరాక బండ బూతులు తిట్టి, కొట్టి బయటకు నెట్టిన చరిత్ర 11 రెడ్డి సొంతం అని, సొంత తల్లి వ్యక్తి గత జీవితం గురించి పోస్టులు పెట్టించిన ఘనుడు, చిన్నప్పటి నుంచి భుజాల మీదా పెంచిన బాబాయ్ ని బాత్రూంలో గొడ్డలి బలి చేసిన వాడు మిమ్మల్ని రక్షిస్తాడు అనుకోవద్దు అని మీకు ఆ ప్రశ్న రావణ్ గాడికి పట్టిన గతి పట్టకముందే యిప్పటికైనా కూటమి ప్రభుత్వం అందిస్తున్న ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాలు అందిపుచ్చుకుని సమాజంలో మంచిగా బ్రతకాలని లేదంటే శ్రీ కృష్ణ జన్మ స్థానానికి వెళ్లడం ఖాయమని అన్నారు కృత్తివెన్ను మండల టీడీపీ సీనియర్ నాయకులు పిన్నెంటి రత్తయ్య అన్నారు ......




# ఇది కేవలం జెన్ జీ మాత్రమే కాదు, బహుజనుల ఉద్యమం కూడా: సతీష్ చందర్

**తణుకు: సెప్టెంబర్ 12: మీ వార్త ప్రతినిధి:** ఇటీవల జరిగిన జెన్ జీ ఉద్యమం, దాని రూపాంతరం మరియు యూత్ మూవ్‌మెంట్స్‌లో బహుజనుల పాత్రపై చర్చించేందుకు 'పీపుల్స్ రిప్రజెంటేషన్ అండ్ జస్టిస్ అస్యూరెన్స్' ( ప్రజ) మొదటి సదస్సు పశ్చిమ గోదావరి జిల్లా తణుకులో నిర్వహించబడింది.
జర్నలిస్ట్, రచయిత, 'ప్రజ' వ్యవస్థాపకులు శ్రీ సతీష్ చందర్ ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఆయన 'బి ఫర్ బ్యాలెట్ సి ఫర్ క్యాస్ట్' పుస్తక రచయిత మరియు 'ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఫర్ పొలిటికల్ లీడర్‌షిప్' (ఐ ఐ పి ఎల్) సంస్థకు నేతృత్వం వహిస్తున్నారు. సదస్సులో సతీష్ చందర్ మాట్లాడుతూ.. నేటి యువజన ఉద్యమాలు 'బర్రెలక్క' నుండి 'కాక్రోచ్' (బొద్దింక) వరకు పయనించాయని, ఇది యువత నేతృత్వంలో సాగుతున్న సామాజిక ఉద్యమాల స్వభావంలో మరియు రూపాలలో వస్తున్న మార్పులను ప్రతిబింబిస్తోందని అన్నారు. యువతరం లేవనెత్తుతున్న సమస్యలను కేవలం "జెన్ జీ" కోణంలోనే కాకుండా, సామాజిక న్యాయం మరియు ప్రాతినిధ్యం కోసం బహుజన సమాజం ఆశిస్తున్న ఆకాంక్షల దృక్కోణం నుండి కూడా చూడాలని ఆయన పేర్కొన్నారు. రాజకీయ పార్టీలు పోటీ పరీక్షల పట్ల సీరియస్‌గా ఉన్నట్లు కనిపించడం లేదని, తరచూ చోటుచేసుకుంటున్న అక్రమాలు, పారదర్శకత లోపం వల్ల యువ ఉద్యోగార్థుల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయని ఆయన వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ఏ రాజకీయ పార్టీ కూడా ఈ విధమైన ఆరోపణల నుంచి పూర్తిగా విముక్తి పొందినట్లు చెప్పుకోలేదని ఆయన అన్నారు.

యువజన సామాజిక ఉద్యమాలలోని వివిధ అంశాలను చర్చించిన సతీష్ చందర్.. యువత ఎదుర్కొంటున్న సమస్యలు, వారి ఆకాంక్షలు, ముఖ్యంగా న్యాయమైన అవకాశాలు, ప్రాతినిధ్యం మరియు న్యాయం కోసం వారు చేస్తున్న డిమాండ్లను ప్రముఖంగా ప్రస్తావించారు. ఈ సమావేశానికి న్యాయవాది శ్రీ వెన్నాపు సుధాకరరావు ఛైర్మన్ మరియు కో-ఆర్డినేటర్‌గా వ్యవహరించారు. ఆంధ్రప్రదేశ్ కాలేజ్ ఆఫ్ జర్నలిజం ప్రిన్సిపాల్ శ్రీమతి గౌరి చందర్, మాజీ సబ్-రిజిస్ట్రార్ నీలం మాల్యాద్రి, 'సామాజిక న్యాయ పోరాట సమితి' వ్యవస్థాపక అధ్యక్షుడు పేరురి మురళీ కుమార్ ఈ సదస్సులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక న్యాయ పోరాట సమితి సభ్యులు గొల్లపల్లి అంబేడ్కర్, 'ప్రజ' సభ్యులు బోడపాటి సుధీర్, దార్ల వెంకటాచార్యులు తదితరులు పాల్గొన్నారు




## బస్సుల కొరతను త్వరలో అధిగమిస్తాం,ప్రయాణికుల భద్రతే ఆర్టీసీ ప్రధాన లక్ష్యం

గోకవరం ఆర్టీసీ డీఎం అజయ్ బాబు కోరుకొండ

**సెప్టెంబర్ 12 (మీ వార్తప్రతినిధి)** ప్రయాణికులను సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేర్చడమే ఆర్టీసీ ప్రధాన లక్ష్యమని గోకవరం ఆర్టీసీ డిపో మేనేజర్ అజయ్ బాబు పేర్కొన్నారు. శనివారం గోకవరం ఆర్టీసీ డిపో కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. డిపో పరిధిలోని ఆర్టీసీ సేవలు, బస్సుల కొరత, ప్రయాణికుల సమస్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ప్రస్తుతం గోకవరం డిపో పరిధిలో 37 ఆర్టీసీ బస్సులు, 13 అద్దె బస్సులు కలిపి మొత్తం 50 బస్సులతో సర్వీసులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతిరోజూ సుమారు 35 వేల మంది ప్రయాణికులను వివిధ ప్రాంతాలకు సురక్షితంగా చేరవేస్తున్నామని చెప్పారు. బస్సుల కొరత వాస్తవమేననిబస్సుల కొరత కారణంగా ఇటీవల కొన్ని సర్వీసులను కుదించడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని పరిశీలిస్తున్నామని, ప్రస్తుతం బస్సుల కొరత ఉన్న మాట వాస్తవమేనని, ఈ సమస్యను ఇప్పటికే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. త్వరలో రాజమహేంద్రవరం డిపోకు ఎలక్ట్రిక్ బస్సులు రానున్నాయని, అనంతరం అక్కడి నుంచి డీజిల్ బస్సులను గోకవరం డిపోకు తరలించే అవకాశం ఉందని తెలిపారు. అలా జరిగితే బస్సుల కొరత కొంతవరకు తీరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.
ప్రస్తుతం అందుబాటులో ఉన్న బస్సులతోనే ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా రూట్లను సర్దుబాటు చేస్తూ సర్వీసులునిర్వహిస్తున్నామని డీఎం తెలిపారు. రంపచోడవరం మార్గాన్ని ఉదాహరణగా పేర్కొన్నారు.



అద్దె బస్సుల డ్రైవర్లు విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ప్రశ్నకు స్పందిస్తూ, అలాంటి ఘటనలు తమ దృష్టికి తీసుకువస్తే తప్పనిసరిగా విచారణ జరిపి శాఖపరమైన చర్యలు తీసుకుంటామని అజయ్ బాబు స్పష్టం చేశారు. ప్రయాణికుల భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండదన్నారు.నూతనంగా ఏర్పాటైన పోలవరం జిల్లా పరిధిలో ఆర్టీసీ సేవల నిర్వహణకు సంబంధించిన బాధ్యతలు తమ డిపోపై ఉన్నాయని డీఎం తెలిపారు. పోలవరం ప్రాంతంలో కొత్త ఆర్టీసీ డిపో ఏర్పాటుకు సంబంధించి ఇటీవల ఒక కమిటీ వచ్చి ప్రాంతాన్ని పరిశీలించి వెళ్లిందని, భవిష్యత్‌లో కొత్త డిపో ఏర్పాటైతే ఆ ప్రాంత ప్రజలకు రవాణా సౌకర్యాలు మరింత మెరుగుపడే అవకాశం ఉందన్నారు.ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అందుబాటులో ఉన్న వనరులతో మెరుగైన సేవలు అందించేందుకు నిరంతరంకృషిచేస్తున్నామని అజయ్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి ఏ అప్పారావు, సిబ్బంది మురళి పాల్గొన్నారు.

## కే.శే దుండేటి కేశవరెడ్డి చిత్ర పటానికి నివాళు లు అర్పించిన టీపీసీసీ డిపార్ట్మెంట్ వైస్ చైర్మన్ నారపోగు వెంకటేశ్వర్లు



**తల్లాడ నీ వార్త ప్రతినిధి.** 12.9.2026 ఇటీవల అనారోగ్యం తో మృతి చెందిన దుండేటి కేశవరెడ్డి చిత్ర పటానికి నివాళ్లు అర్పించిన టీపీసీసీ,రాజ వైస్ ఛైర్మెన్ నారపోగు వెంకటేశ్వర్లు, సత్తుపల్లి నియోజకవర్గ దీజ సెల్ నాయకులు కోడూరి వీరకృష్ణ పాల్గొని నివాళ్ళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో బీసీ సెల్ నాయకులు విలసాగరం శ్రీనివాసరావు, బొడ్డు కృష్ణ, విలసాగరం వెంకటేశ్వర్లు, రాజసెల్ నాయకులు సంగెపు వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ యూత్ నాయకులు ఇస్నేపల్లి రాజశేఖర్, పంచాయతి డెవలప్మెంట్ బోర్డు మెంబెర్ ఇస్నేపల్లి లక్ష్మణ్ గొల్లమందల ఏసోబు, పగిడిపల్లి వెంకటి, ఇస్నేపల్లి వంశీ,పగిడిపల్లి సురేష్, వంకాయల పుల్లయ్య,వేణు పాల్గొన్నారు...

## ప్రత్యామ్నాయ ఎరువుల వినియోగంపై అవగాహన



**కుకునూరు సెప్టెంబర్ 12 (మి వార్తా ప్రతినిధి)** కుకునూరు మండల కేంద్రం లో మన రైతు సేవ కేంద్రం ప్రాపేటర్ వేల్పుల వెంకన్న బాబు సమక్షంలో ఏలూరు ×ఖీఖీజూ జిల్లా అధికారి దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో రైతుల సదస్సు జరిగినది. రైతులకు నాణ్యమైన వ్యవసాయ ఇన్‌పుట్‌లను అందించడంతో పాటు, భూసారాన్ని పరిరక్షిస్తూ స్థిరమైన వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు ప్రత్యామ్నాయ ఎరువుల వినియోగంపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని శిక్షణా ఇవ్వడం జరిగింది రైతులు సాంప్రదాయ రసాయనిక ఎరువులపై పూర్తిగా ఆధారపడకుండా, పంట అవసరాలకు అనుగుణంగా ప్రత్యామ్నాయ ఎరువులను వినియోగించడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు.ముఖ్యంగా నానో ఎరువులు, జీవ ఎరువులు, సాగరిక, బోరాన్, నేచురల్ పొటాష్ తదితర ప్రత్యామ్నాయ ఎరువుల వినియోగ విధానం, పంటలకు వాటి వల్ల కలిగే ప్రయోజనాలు, సరైన మోతాదులో వినియోగించాల్సిన పద్ధతులపై శిక్షణ ఇచ్చారు. రైతులకు సరైన మార్గదర్శకత్వం అందించాలని సూచించారు. ప్రత్యామ్నాయ ఎరువులపై రైతుల్లో అవగాహన పెంచడం ద్వారా భూసార పరిరక్షణతో పాటు, వ్యవసాయంలో ఉత్పాదకత, నాణ్యతను మెరుగుపరచవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## సీతారాం ఏచూరి ఆశయాలను కొనసాగిద్దాం




**ఏలూరు, సెప్టెంబర్ 12 మి వార్తా (ప్రతినిధి) :** మతతత్వ రాజకీయాలను అడ్డుకుని, లౌకికవాదాన్ని బలోపేతం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి యర్నం సాయికిరణ్ జిల్లా కమిటీ సభ్యులు యర్రంశెట్టి నాగేంద్రరావు పిలుపునిచ్చారు. సీతారాం ఏచూరి ద్వితీయ వర్ధంతి సందర్భంగా శనివారం స్థానిక సుందరయ్య భవనం ప్రజాసంఘాల కార్యాలయంలో సిపిఎం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి యర్నం సాయికిరణ్,జిల్లా కమిటీ సభ్యులు యర్రంశెట్టి నాగేంద్రరావు మాట్లాడుతూ, భారత కమ్యూనిస్టు ఉద్యమంలో సీతారాం ఏచూరి విశిష్టమైన పాత్ర పోషించిన నాయకుడని అన్నారు. మార్క్సిస్టు సిద్ధాంతవేత్తగా, పార్లమెంటేరియన్‌గా, రచయితగా, విద్యార్థి ఉద్యమకారుడిగా, లౌకిక ప్రజాస్వామ్య పరిరక్షకుడిగా ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. సీతారాం ఏచూరి జీవితం నేటి తరానికి ఒక రాజకీయ పాఠశాల వంటిదని, లోతైన అధ్యయనం, సిద్ధాంతపరమైన నిబద్ధత, ప్రజా సమస్యలపై అవగాహన ఆయన రాజకీయ జీవితంలో ముఖ్యమైన లక్షణాలని తెలిపారు. ప్రజాస్వామ్య హక్కులు, రాజ్యాంగ విలువలు, లౌకికవాద పరిరక్షణ కోసం ఆయన చేసిన కృషి స్ఫూర్తిదాయకమన్నారు. దేశంలో పెరుగుతున్న ఆర్థిక అసమానతలు, నిరుద్యోగం, రైతాంగం--కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వ రంగ సంస్థల బలహీనత వంటి అంశాలపై సీతారాం ఏచూరి లేవనెత్తిన ప్రశ్నలు నేటికీ ప్రాసంగికంగా ఉన్నాయని సాయికిరణ్ అన్నారు. మతతత్వ రాజకీయాలకు వ్యతిరేకంగా ప్రజల ఐక్యతను కాపాడటం, సామాజిక న్యాయం కోసం పోరాడటం ఆయన ఆశయాల్లో ముఖ్యమైనవని పేర్కొన్నారు. సీతారాం ఏచూరి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం మనందరి బాధ్యతని అన్నారు. ప్రజాస్వామ్య హక్కులను కాపాడుదాం, లౌకికవాదాన్ని పరిరక్షిద్దాం, కార్మికులు--రైతుల హక్కుల కోసం ఐక్యంగా పోరాడుదాం, సామాజిక న్యాయం సాధనకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఆయన చూపిన మార్గంలో ప్రజా ఉద్యమాలను మరింత బలోపేతం చేద్దామని అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు పోచవరపు వెంకటేశ్వర్లు, కార్మిక సంఘం నాయకులు దాసరి సౌజన్య, పాముల అన్నపూర్ణ, ఓగిరాల నాగరాజు, దారా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

Edited Printed Published & Owned by U. SHEKHAR. And Printed at Mani Raghava Printers, #A-20, Vambay Colony, Hyderabad, Rajendranagar, Rangareddy, Telangana.
Published at Manikanta Publications, H.No. 3-67/3/66, Netaji Nagar, Nallagandla, Serilingampally, Rangareddy (Dist), Telangana, EDITOR U.SHEKHAR, RNI. NO. TEL/2018/77112

# ఘనంగా తోట సీతారామలక్ష్మి జన్మదినోత్సవ వేడుక



**భీమవరం: సెప్టెంబర్ 12: మీ వార్త ప్రతినిధి:** భీమవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ మాజీ ఎంపీ తోట సీతారామలక్ష్మి జన్మదినోత్సవ వేడుక పురస్కరించుకొని నియోజకవర్గంలోని వీరవాసరం ,భీమవరం మండలాలు మరియు భీమవరం పట్టణంలో టిడిపి నాయకులు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా పట్టణ టిడిపి ఆధ్వర్యంలో గునుపూడి సోమేశ్వర జనార్ధన స్వామి శివాలయంలో సీతారామలక్ష్మి గోత్రనామాలతో పూజాది కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం పట్టణ తెలియకపోతే ఉపాధ్యక్షుడు చెరుకు తిరుపతరావు ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్ల పంపిణీ చేశారు. భీమవరం నియోజకవర్గంలోని అన్ని దేవాలయాలలో దేవాలయ ధర్మకర్తలు సీతారామలక్ష్మి గోత్రనామాలతో పూజా అధికారి కార్యక్రమాలు నిర్వహించారు. వెంకటేశ్వర బదిరీల పాఠశాలలో కేకు కోసి సీతారామలక్ష్మికి శుభాకాంక్షలు తెలిపిన అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు పళ్ళు స్నాక్స్ పంపిణీ చేశారు. మావుళ్ళమ్మ దేవాలయ ధర్మకర్త మిర్తిపాటి గున్నేశ్వరరావు ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులకు మూడు లక్షల రూపాయల భీమా చేయించిన బాండ్ పత్రాలను పంపిణీ చేశారు. భీమవరం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి పళ్ళు పాలు రొట్టెలు పంపిణీ చేశారు. నియోజకవర్గ టిడిపి ఆధ్వర్యంలో భీమవరంలోని అన్నక్యాంటీన్ల వద్ద పేదలకు ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భీమవరం బీవీరాజ్ పార్క్ ఎదురుగా ఉన్న ప్రేమాలయ వృద్ధుల ఆశ్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ అంగర వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వీరవాసరం మండల టిడిపి అధ్యక్ష కార్యదర్శులు కొల్లెపర శ్రీనివాస్ వీరవల్లి శ్రీనివాస్ భీమవరం మండల టిడిపి అధ్యక్ష కార్యదర్శులు కొయ్యలగడ్డ గణపతి కోళ్ల సీతారాం ఆధ్వర్యంలో స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహాల వద్ద వద్ద కేకు కోసి సీతారామలక్ష్మికి శుభాకాంక్షలు తెలుపుతూ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోళ్ళ నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి అత్యంత బలమైన నాయకులలో తోట సీతారామలక్ష్మి ఒకరని పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు సీతారామలక్ష్మి సమర్థవంతమైన నాయకత్వంతో పార్టీని పటిష్టపరిచి తిరిగి అధికారంలోకి తీసుకురావడంలో ప్రముఖ పాత్ర వహించారని అభినందించి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. ఏఎంసీ చైర్ పర్సన్ కలిదిండి సుజాత రామచంద్రరాజు మాట్లాడుతూ ఉన్నత కుటుంబాన్ని నుంచి వచ్చిన సీతారామలక్ష్మి విశ్రాంతి లేకుండా పార్టీ ఆదేశించిన అన్ని కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఏఎంసీ మాజీ చైర్మన్ ఇందుకురి రామలింగరాజు మాట్లాడుతూ సీతారామలక్ష్మికి వచ్చిన అన్ని పదవులను సమర్థవంతంగా నిర్వహించారని ప్రశంసించారు. టిడిపి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు మద్దుల రాము చల్లబోయిన గోవింద్ మాట్లాడుతూ సీతారామలక్ష్మి మున్సిపల్ చైర్ పర్సన్ గాను ఉమ్మడి జిల్లా అధ్యక్షురాలుగాను రాజ్యసభ సభ్యురాలుగాను పోలీట్ బ్యూరో సభ్యురాలుగా ప్రస్తుతం నియోజకవర్గ ఇన్చార్జిగాను అనేక పదవలను ఎటువంటి అవినీతికి తావు లేకుండా అత్యంత నీతి నిజాయితీతో పదవీ బాధ్యతలు నిర్వహించి మా అందరికీ స్ఫూర్తిదాయకమని వారు నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎద్దు ఏసుపాదం, మైలబత్తుల ఐజాక్ బాబు, విజ్జురోతు రాఘవులు, గొలగాని రమేష్, చెరుకు తిరుపతిరావు, అంగర వెంకటేశ్వరరావు, మిర్తిపాటి గున్నేశ్వరరావు, మాదాసు కనకదుర్గ, సయ్యద్ నసీమబేగం, గంధం రాధాకుమారి, గుల్లంకి శ్రీలక్ష్మి, నక్కరాజు లక్ష్మి, నేదునూరి గంగాధర్, తిలక్, ఎండి షాబు, ఎండి ఫిరోజ్, పడమట సోమేశ్వరరావు, బొక్క శ్రీనివాస్, మరపట్ల శ్యాంబాబు, టీవీవీ ప్రసాద్ మాంతి గణపతి, చింతపల్లి బాలాజీ క్లస్టర్ యూనిట్ బూత్ కన్వీనర్లు గ్రామ వార్డు పార్టీల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సరస్వతి విద్యానికేతన్ కరస్పాండెంట్ పెనకటి గంగాధర్ రావు విద్యార్థులతో మట్టి వినాయక ప్రతిమల పంపిణీ





**కోరుకొండ సెప్టెంబర్ 12 (మీ వార్త ప్రతినిధి)** పర్యావరణ పరిరక్షణతో పాటు భక్తి భావాన్ని పెంపొందించేలా కోరుకొండ సరస్వతి విద్యానికేతన్ కరస్పాండెంట్ వెనకటి గంగాధర్ రావు ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ పెనకటి గంగాధర్ రావు మట్టి వినాయక ప్రతిమలను ప్రత్యేకంగా తయారుచేసివిద్యార్థులందరికీ పంపిణీ చేశారు. వినాయకచవితిపర్వదినాన్ని పురస్కరించుకుని విద్యార్థుల్లో పర్యావరణంపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో మట్టి వినాయక ప్రతిమలనురూపొందించారు. రసాయనాలతో తయారైన విగ్రహాల వల్ల చెరువుల్లోనీటికికలిగే నష్టాన్ని నివారించేందుకు మట్టివిగ్రహాలనువినియోగించడం ఎంతో శ్రేయస్కరమని ఈసందర్భంగాసూచించారు.ప్రతి విద్యార్థికి మట్టివినాయక ప్రతిమను అందజేసి, భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించాలని, అనంతరం ప్రతిమలను సహజ పద్ధతిలో నిమజ్జనం చేయాలని సూచించారు. చిన్నారులలో పర్యావరణ పరిరక్షణ, సంప్రదాయాల పట్ల గౌరవం, సామాజిక బాధ్యత వంటి విలువలను పెంపొందించడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆవోపాఆధ్వర్యంలోవినాయక మట్టి ప్రతిమలు పంపిణి



**రాజమహేంద్రవరం సెప్టెంబర్ 12 (మీ వార్త ప్రతినిధి)**ఆర్య వైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ (అవొపా)ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం వినాయక మట్టి ప్రతిమలను ఎకో ఫ్రెండ్లీ ఆధ్వర్యంలో చల్లపల్లి వారి వీధి టీ నగర్ గణపతి మందిరం వద్ద పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఆవోపా, టీ నగర్ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ల ఆధ్వర్యంలో వరుసగా 6 సంవత్సరాలుగా విగ్రహాల పంపిణినిర్వహిస్తున్నామన్నారు.పలు సంఘాలకు నాయకత్వం వహిస్తూ తనదైన శైలిలో సేవలను అందిస్తున్న బురగడ్డ మురళీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో 500 గణేశుని మట్టి విగ్రహాలను అంద జేశారు. ఈ కార్యక్రమంలో ఆవోపా రాజమహేంద్రవరం అధ్యక్షులు రవికుమార్, కార్యదర్శిరాము,కొశాధికారి రమణ,ఉపాధ్యక్షులు సబ్బిశెట్టి రాంబాబు తో పాటు స్థానిక మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## బీసీ భవన్‌లో మంత్రి సవిత ఆధ్వర్యంలో కీలక సమావేశం



**భీమవరం: సెప్టెంబర్ 12: మీ వార్త ప్రతినిధి:** విజయవాడ బీసీ భవన్‌లో బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో కృష్ణ బలిజ పూసల వెల్ఫేర్ ు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డా. గంటా త్రిమూర్తులు పాల్గొన్నారు. సమావేశంలో బీసీ కార్పొరేషన్ల చైర్మన్లు పనితీరు మెరుగుదల, ప్రభుత్వం చేపడుతున్న బీసీ అభివృద్ధి కార్యక్రమాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా బీసీ వర్గాల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి ప్రభుత్వం అమలు చేయాలని మంత్రి సవిత కు సూచించగా, కార్పొరేషన్ తరఫున డా.గంటా త్రిమూర్తులు పలు సూచనలు, అభిప్రాయాలను వెల్లడించారు.ఈ సందర్భంగా మంత్రి సవిత స్పందిస్తూ, త్వరలోనే ఆదరణ--3 పథకాన్ని అమలు చేయడంతో పాటు బీసీ సబ్సిడీ లోన్స్ అందిస్తామని, అలాగే కొన్ని బీసీ కార్పొరేషన్లకు త్వరలో డైరెక్టర్లను నియమిస్తామని హామీ ఇచ్చారు. సమావేశం అనంతరం మంత్రి సవిత చైర్మన్లందరికీ స్వయంగా భోజనం వడ్డించి,ఆ తర్వాత అందరితో కలిసి భోజనం చేస్తూ ఆప్యాయంగా మాట్లాడారు. మంత్రి స్వయంగా భోజనం వడ్డించి, అందరితో కలిసి భోజనం చేస్తూ ఆప్యాయంగా మాట్లాడారు. సమావేశంలో వివిధ బీసీ కార్పొరేషన్ల సహచర చైర్మన్లు, బీసీ సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ లో 421 కేసులు రాజీ



**భీమవరం: సెప్టెంబర్ 12: మీ వార్త ప్రతినిధి:** రాష్ట్ర మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు ఈ సంవత్సరపు మూడవ జాతీయ లోక్ అదాలత్ ను మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో పెండింగ్ మరియు ప్రీ లిటిగేషన్ కేసుల పరిష్కారం నిమిత్తం భీమవరంలో వున్న అన్ని కోర్టుల్లో శనివారం జాతీయ లోక్ అదాలత్ ను నిర్వహించారు. ఏ కోర్టు కేసులు ఆ కోర్టులోనే పరిష్కరించుకునేలా మొత్తం ఐదు బెంచ్ లను ఏర్పాటు చేసారు. మూడవ అదనపు జిల్లా కోర్టు కేసులను పోక్సో కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి మరియు సంస్థ చైర్మన్ డాక్టర్ బి. లక్ష్మీనారాయణ పరిష్కరించారు. సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు కేసులు మరియు ప్రీ లిటిగేషన్ కేసులను ఆ కోర్టు న్యాయమూర్తి ఎం. సుధారాణి రాజీ చేసారు. ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు కేసులను ఆ కోర్టు న్యాయమూర్తి సి. రమ్య పరిష్కరించారు. 1వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు కేసులను ఆ కోర్టు న్యాయమూర్తి పి. హనీష పరిష్కరించారు. అదేవిధంగా రెండవ అదనపు జుడీషియల్ మొదటి తరగతి మేజిస్ట్రేట్ కేసులను ఆ కోర్టు న్యాయమూర్తి ఎన్. జ్యోతి రాజీ చేసారు. పై లోక్ అదాలత్ బెంచ్ లకు న్యాయవాది సభ్యునిగా కల్పన, జోసఫ్, సుబ్బారాయుడు, రామ్మూర్తి (సాయి) మరియు మల్లేశ్వరరావు పాల్గొని కేసుల రాజీకి కృషి చేసారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు యేలేటి న్యూటన్, న్యాయవాదులు, పోలీసు అధికారులు, కోర్టు సిబ్బంది, కక్షిదారులు హాజరై జాతీయ లోక్ అదాలత్ ను జయప్రదం చేసారు.ఈ రోజు జాతీయ లోక్ అదాలత్ లో సివిల్ కేసులు 33, క్రిమినల్ కేసులు 355, బ్యాంకు, బిఎస్ఎన్ఎల్ మొండి బాకీ కేసులు 33 మొత్తం 421 కేసులు రాజీ చేసారు. సుమారు మూడు కోట్ల యాభై అయిదు లక్షల రూపాయల విలువైన కేసులు రాజీ చేసి కక్షిదారులకు ఇప్పించారు.

## కొనసాగుతున్న పారామెడికల్ కాంట్రాక్టు నిరసన..







**కాకినాడ, సెప్టెంబర్ 12 ( మీ వార్త ప్రతినిధి ):** కాంట్రాక్టు ఉద్యోగుల గా పనిచేస్తున్న పారామెడికల్ ఉద్యోగుల ను రెగ్యులర్ చెయ్యాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా జె ఏ సి ఆధ్వర్యంలో కాంట్రాక్టు సిబ్బంది ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చే విధంగా వివిధ రూపాల్లో నిరసన వ్యక్తం చేస్తున్నారు.ఇందులో భాగంగా శనివారం కాకినాడ జిల్లా సామాన్య ఆసుపత్రి నందు కాంట్రాక్టు సిబ్బంది నోటి కి రిబ్బన్ కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు.ఎన్నో ఏళు ్లగా ఒప్పంద ప్రాతిపదికన వీరు ఆసుపత్రి లో పనిచేస్తున్నారు.వీరంతా రోజు వేలాది మందికి వైద్య సేవలు అందిస్తున్నారు.చాలీ చాలని జీతాలు తో తమ జీవితాలు, తమ కుటుంబాలు దుర్భర స్థితికి నెట్టాయని.. వివిధ ప్రాంతాలు నుండి వచ్చి ఇక్కడ అద్దె నివాసాల్లో వుంటూ ప్రాణాలు తెగించి విధులు నిర్వహిస్తున్నామని .ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి తమను రెగ్యులర్ చెయ్యాలని, అప్పటి వరకు నూరు శాతం గ్రాస్ శాలరీ ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు .ఉద్యోగి మరణిస్తే 50 లక్షలు పరిహారం తో పాటు కుటుంబం లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ం

## నెల్లూరును రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతాం: పొంగూరు షరణి



**నెల్లూరు జిల్లా సెట్టంబర్ 12 (మీ వార్త ప్రతినిధి )** రూపాయికే విలాసవంతమైన ఫంక్షన్ హాల్.మంత్రి నారాయణ ప్రజా నిబద్ధత నిదర్శనం.1.40 కోట్లతో రేబాల పార్కు అభివృద్ధి -- పర్యటించి హర్షం వ్యక్తం చేసిన పొంగూరు షరణి.ఈ నెల 16న నెల్లూరుకు మంత్రి నారా లోకేష్..=ూ=, ఇూ= మోడల్ స్కూల్స్ పరిశీలించిన పొంగూరు షరణిమా నాన్న మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ గారు ఎన్నికల ప్రచారంలో 8వ డివిజన్‌లో పర్యటించినప్పుడు పండు అనే చిన్నారి కోరిన హామీని నెరవేర్చి, ఆ బాలుడి చేతుల మీదుగానే పార్కును ప్రారంభించడం ఆయన నైతికతకు, ప్రజా నిబద్ధతకు నిదర్శనమని మంత్రి నారాయణ కుమార్తె పొంగూరు షరణి తెలిపారు. చీజూూ 25 లక్షలు, కార్పొరేషన్ 1.15 కోట్లు నిధులతో మొత్తం 1.40 కోట్ల అంచనాతో నిర్మించిన ఈ ప్రాజెక్టులో అధునాతన ూజ జిమ్, కమ్యూనిటీ హాల్ అందుబాటులోకి వచ్చాయని, పేదలకు ప్రైవేట్ హాల్స్ భారం కాకూడదనే ఏకైక ఉద్దేశంతో సెంట్రల్ ూజ, 500 మంది కెపాసిటీ, విశాలమైన పార్కింగ్ ఉన్న హాల్‌ను కేవలం రూపాయికే అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ నెల 16న ఐటీ మంత్రి నారా లోకేష్ గారి పర్యటన నేపథ్యంలో డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్‌తో కలిసి స్టోన్ హౌస్ పేటలోని =ూ=, మూలాపేటలోని ఇూ= పాఠశాలల ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం రేబాల పార్కును పర్యటించిన షరణి, అక్కడ ఉన్న వాతావరణం, జిమ్ ఎక్విప్‌మెంట్ చాలా బాగుందని, ఎంతో ఆహ్లాదకరంగా ఉందని తీవ్ర సంతృప్తి వ్యక్తం చేస్తూ తమ నాన్నగారు ఇచ్చే ప్రతి మాటనూ ఖచ్చితంగా పాటిస్తూ నెల్లూరును రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతారని స్పష్టం చేశారు. ఇప్పటికే నగరంలో 35 పార్కులను అందుబాటులోకి తెచ్చామని, త్వరలోనే వాటర్ స్పోర్ట్స్, అడ్వెంచర్ పార్కులను కూడా ప్రారంభించబోతున్నామని వెల్లడించగా, అక్కడ తనతో సరదాగా గడిపిన పిల్లలు థాంక్యూ నారాయణ సార్, థాంక్యూ షరణి గారు అంటూ ఎంతో ఆనందంతో కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో 8వ డివిజన్ క్లస్టర్ ఇంచార్జి తిరుమల నాయుడు,కో క్లస్టర్ -హేమంత్,వైస్ ప్రెసిడెంట్ శేఖర్,మల్లి, అజయ్,సుబ్బారావు..తదితరులు పాల్గొన్నారు

## హ్యూమన్ రైట్స్ కమిటీ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ మండల యువజన అధ్యక్షుడిగా దొరబాబు రాపాక



**రాజోలు, సెప్టెంబర్ 12 మీ ( వార్త ప్రతినిధి)** ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ ఆఫ్ ఇండియా కోనసీమ మండల యువజన అధ్యక్షుడిగా దొరబాబు రాపాక నియమితులయ్యారు. ఈ మేరకు హైదరాబాద్‌లో శనివారం నిర్వహించిన సమావేశంలో కమిటీ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ జాతీయ అధ్యక్షుడు శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ కల్వ వీరేందర్ నియామక పత్రాన్ని అందజేశారు. 2026 సెప్టెంబర్ 9 నుంచి 2027 సెప్టెంబర్ 8 వరకు ఏడాది పాటు దొరబాబు రాపాక ఈ బాధ్యతల్లో కొనసాగనున్నారు. మానవ హక్కుల పరిరక్షణకు కృషి చేయడంతో పాటు, హక్కుల ఉల్లంఘనకు గురైన బాధితులకు అండగా నిలిచి, ప్రజల హక్కుల కోసం సమర్థవంతంగా పనిచేయాలని కమిటీ ప్రతినిధులు సూచించారు.దొరబాబు రాపాకకు ఉన్న సామాజిక సేవ పట్ల ఆసక్తి, ప్రజా సమస్యలపై అవగాహన, సేవా అనుభవాన్ని పరిగణనలోకి తీసుకుని ఈ బాధ్యతలను అప్పగించినట్లు నియామక పత్రంలో పేర్కొన్నారు. కమిటీ నిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా బాధ్యతలను నిజాయితీగా, నిబద్ధతతో నిర్వర్తించాలని సూచించారు.ఈ సందర్భంగా తనను ఎంపిక చేసిన ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ ఆఫ్ ఇండియా జాతీయ ప్రతినిధులకు దొరబాబు రాపాక కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ, మానవ హక్కుల పరిరక్షణతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో దొరబాబు రాపాకకు నియామక పత్రం అందజేస్తున్న ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ ప్రతినిధులు.

## కోరుకొండలో ఏవీధికెళ్లినా సునకాల స్వైరవిహారం

**బెంబేలెత్తుతున్న ప్రజలు**

**పట్టించుకోని అధికారులు**



**కోరుకొండ సెప్టెంబరు 12 (మీ వార్త ప్రతినిధి)** తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండల ప్రధాన కేంద్రంలో పలు వీధులు, ప్రధాన రహదారులు, కాలనీల్లో మందలకొద్దీ వీధి కుక్కలు స్వైరవిహారం చేస్తుండటంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో రోడ్లపై గుంపులుగా సంచరిస్తున్న కుక్కల కారణంగా ద్విచక్ర వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్నారులు, వృద్ధులు ఒంటరిగా బయటకు రావాలంటేనే భయపడాల్సిన పరిస్థితి నెలకొంది. కుక్కలు ఒక్కసారిగా వాహనాల వెంటపడుతుండటంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో వీధుల్లో కుక్కల గుంపులు తిరుగుతుండటంతో ప్రజలు బయటకు రావడానికి జంకుతున్నారు.
వీధి కుక్కల బెడదను నియంత్రించేందుకు సంబంధిత అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. కుక్కలకు వ్యాధి నిరోధక టీకాలు వేయడంతో పాటు, వాటి సంఖ్యను నియంత్రించే చర్యలు చేపట్టాలని, ప్రజలకు ఇబ్బంది కలగకుండా సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని కోరుకొండలో వీధి కుక్కల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.